www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం
ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

ఆదివారం 24-05-2026
సంపుటి: 2 సంచిక: 34
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాస్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 10
వెల: రూ.2.00
Simultaneously published from
, Asifabad, Karimnagar, Adilabad ,
www.jananinadam.com



2వ పేజీలో...

## ఇరాన్‌ను దెబ్బతీశాం..

### చర్చల కోసం వెంపర్లాడుతోంది

- ఇరాన్ సైనిక శక్తిని నాశనం చేశామన్న ట్రంప్
- ఇప్పుడు చర్చల కోసం టెహ్రాన్ ఆరాటపడుతోందని వ్యాఖ్య
- ఇరాన్‌ను ఎప్పటికీ అణ్వాయుధం కలిగి ఉండనివ్వబోమని స్పష్టీకరణ
- ఇరాన్‌తో వ్యవహారం ముగిస్తే చమురు ధరలు పడిపోతాయని వెల్లడి
- అమెరికా సైనిక శక్తి ప్రపంచంలోనే అత్యంత గొప్పదని కితాబు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా చేపట్టిన సైనిక చర్యలతో ఇరాన్ తీవ్రంగా బలహీనపడిందని, ఇప్పుడు చర్చల కోసం వెంపర్లాడుతోందని ఆయన పేర్కొన్నారు. టెహ్రాన్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాన్ని కలిగి ఉండనివ్వబోమని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూయార్క్‌లోని రాక్‌లాండ్ కౌంటీలో జరిగిన ఓ ర్యాలీలో మద్దతుదారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. "ఇప్పుడు ఇరాన్ నేవీ, వైమానిక దళం అన్నీ నాశనమయ్యాయి. వారి నాయకులు కూడా పోయారు. కానీ, ఫేక్ న్యూస్ చూస్తే అంతా సవ్యంగా ఉన్నట్లు చూపిస్తారు. వాస్తవానికి వారు అస్సలు బాగా లేరు. చర్చల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు" అని వ్యాఖ్యానించారు.

# దేశవ్యాప్తంగా భానుడి..
# భగభగలు

### బయటకు రావాలంటే భయపడతున్న జనాలు



2వ పేజీలో...

న్యూఢిల్లీ,మే23 : దేశంలో భానుడు తన ఉగ్రరూపం చూపిస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది గంటల నుంచే ఎండలు భగభగ మండుతున్నాయి. జనం ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టాలంటే భయంతో వణికిపోతున్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ఇళ్లకే పరిమితం అవుతున్నారు. రానున్న వారం రోజులపాటు కూడా తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. రెండు తెలుగు రాష్ట్రాలు సహా వాయవ్య, మధ్య, తూర్పు భారత్‌లోని పలు మైదాన ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని అంచనావేసింది.



## కూలిన చీతా హెలికాప్టర్..

### ముగ్గురు ఆర్మీ ఆఫీసర్లకు తప్పిన ప్రమాదం.. సెల్ఫీ దిగిన మేజర్ జనరల్

న్యూఢిల్లీ: భారతీయ సైన్యాధికారులు ముగ్గురు తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ఆ ముగ్గురూ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ .. లడాఖ్‌లోని లేహ్ ప్రాంతంలో కూలింది. తంగ్సే ప్రాంతంలో కూలిన ఆ హెలికాప్టర్ ఘటన గురించి నిజాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. చీతా ఫ్లీట్‌కు చెందిన ఆ చాపర్... మే 20వ తేదీన కూలినట్లు తెలుస్తోంది. కానీ అధికారులు ఇవాళ ఆ విషయాన్ని కన్ఫర్మ్ చేశారు. కూలిన చాపర్‌లో లెఫ్టినెంట్ కల్నల్, మేజర్, మేజర్ జనరల్ ఉన్నారు. సింగిల్ ఇంజిన్ చాపర్‌కు లెఫ్టినెంట్ కల్నల్‌తో పాటు ఓ మేజర్ పైలెట్‌గా ఉన్నారు.

2వ పేజీలో...





యాదగిరిగుట్ట, మే23 : యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ శ్రీలక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.43.80 కోట్లతో నిర్మించనున్న వేద పాఠశాలకు రేవంత్ శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి వేదపాఠశాలకు భూమిపూజ చేశారు.

## యాదగిరిగుట్టలో
# సీఎం పర్యటన

2వ పేజీలో...

### వందకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
### రూ.43.80 కోట్లతో వేదపాఠశాలకు భూమిపూజ



## బాదుడే..

### - మళ్లీ పెరిగిన ఇంధన ధరలు
### - పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్‌పై 91 పైసలు భారము

న్యూఢిల్లీ : దేశంలో మోడీ ప్రభుత్వం మరోసారి ఇంధన ధరలను పెంచింది. పెట్రోల్‌పై లీటరుకు 87 పైసలు, డీజిల్‌పై 91 పైసలు పెంచినట్లు చమురు కంపెనీలు ప్రకటించాయి. పది రోజుల్లో ఇది మూడోసారి ధరల పెంపు కావడం గమనార్హం. తాజా పెంపుతో తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.112.60కు చేరుకోగా, డీజిల్ ధర రూ.101 దాటింది. కొచ్చిలో పెట్రోల్ ధర రూ.110.60 కాగా, డీజిల్ ధర రూ.99.54కు చేరింది. ఇప్పటికే మొదటి దఫాలో లీటరుకు రూ.3 చొప్పున పెంచిన ప్రభుత్వం, అనంతరం పెట్రోల్‌పై 86 పైసలు, డీజిల్‌పై 83 పైసలు పెంచింది. తాజాగా మరోసారి పెంపుతో మొత్తం పెరుగుదల రూ.4 దాటింది. ప్రభుత్వరంగ చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్ ధరలను కనీసం లీటరుకు రూ.15 వరకు పెంచాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు సమాచారం. అయితే ఒక్కసారిగా భారీగా పెంచితే ప్రజా వ్యతిరేకత పెరిగే అవకాశముండటంతో, దశలవారీగా ధరలను పెంచే వ్యూహాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో కూడా ఇదే విధానాన్ని అమలు చేశారు.

2వ పేజీలో...



## బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు..
# ఫ్యూచర్ సిటీకి తిరుగులేదు

### హరీష్ వ్యాఖ్యలపై పొంగులేటి కౌంటర్

హైదరాబాద్, మే23 : బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు.. ఫ్యూచర్ సిటీకి తిరుగులేదు' అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. లాగే మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా నుంచి ఫ్యూచర్ సిటీని ఆపేస్తామంటూ హరీశ్‌రావు ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు.
ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పొంగులేటి పోస్టు పెట్టారు. బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు ఫ్యూచర్ ఏంటో ఆయనకే తెలియదు అంటూ కౌంటర్ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ భూములపై అమెరికాలో ఎవరికైనా ఒప్పందాలు చేసుకున్నారా..? అంటూ నిలదీశారు.

2వ పేజీలో...



2వ పేజీలో...

### ఏఐ కాప్ రైటర్... యాప్ ను ఆవిష్కరించిన
# సజ్జనార్

'హైదరాబాద్ నగర పోలీస్' మరో చారిత్రాత్మక ముందడుగు
అందుబాటులోకి కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్
10కి పైగా భారతీయ భాషలను గుర్తించే సామర్థ్యం



## అడుగుకో అవినీతి
# తిమింగళం

2వ పేజీలో...

హైదరాబాద్, : :హైదరాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ కుమార్ నివాసాలపై జరిగిన ఏసీబీ దాడులు, అక్కడ బయటపడిన రూ. 100 కోట్ల అక్రమ ఆస్తుల ఉదంతం నగరంలో అవినీతి ఏ స్థాయిలో వేళ్లూనుకుందో మరోసారి నిరూపించింది. నెలకు లక్షన్నర రూపాయల పరిమిత జీతం తీసుకునే ఒక ప్రభుత్వ ఉద్యోగి, కొద్ది సంవత్సరాల వ్యవధిలోనే ఇంతటి భారీ సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించగలిగారనే ప్రశ్న సామాన్యుడిని విస్మయానికి గురిచేస్తోంది. హైదరాబాద్ మహానగర పరిధిలోని ప్రభుత్వ శాఖలైన జీహెచ్‌ఎంసీ, జలమండలి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ , టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అవినీతి అనేది ఒక సమాంతర ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందింది. లంచాల రూపంలో వస్తున్న ఈ అక్రమ సొమ్మంతా మెట్రో నగర శివార్లలోని రియల్ ఎస్టేట్ రంగంలోకి అడ్డూఅదుపూ లేకుండా ప్రవహిస్తోంది. ఐటీ కారిడార్‌లోని విలాసవంతమైన గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లు, రీజినల్ రింగ్ రోడ్డు పరిసరాల్లోని వందలాది ఎకరాల ల్యాండ్ బ్యాంకులు మెజారిటీ భాగం ఇలాంటి కలుషిత సంపాదనతోనే కొనుగోలు చేస్తున్నారు. నిజాయితీగా సంపాదించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు లేదా వ్యాపారవేత్తల కంటే, ఇరుకు గదుల్లో కూర్చునే అవినీతి ప్రభుత్వ అధికారులే నేడు రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను శాసిస్తూ ధరలను కృత్రిమంగా పెంచుతున్నారు.



## బొగ్గు గనిలో గ్యాస్
# పేలుడు

2వ పేజీలో...

### - 82 మంది మృతి

చైనా : ఉత్తర చైనా షాంగ్జీ ప్రావిన్స్‌లోని లిషునేయు బొగ్గు గనిలో గ్యాస్ పేలుడు సంభవించి 82 మంది చని పోయారు. తొమ్మిదిమంది కార్మికుల ఆచూకీ తెలియాల్సి ఉంది. దేశంలో దశాబ్ద కాలంలో జరిగిన అత్యంత ఘోరమైన మైనింగ్ విపత్తులలో ఇది ఒకటి. ప్రమాదం జరిగిన భూగర్భం లో రెస్క్యూ బృందాలు సహాయకచర్య లు చేపట్టాయి. విపత్తుకు సంబంధించి గని అధికారులను అదుపులోకి తీసుకున్నట్లు రాష్ట్ర మీడియా నివేదించింది. షాంగ్జీ ప్రావిన్స్‌లోని క్విన్యువాన్ కౌంటీలోని లిషునేయు బొగ్గు గనిలో శుక్రవారం తెల్లవారుజామున గ్యాస్ పేలుడు సంభవించింది,

# యాదగిరిగుట్టలో సీఎం పర్యటన

మొదటిపేజీ తరువాయి...



ప్రత్యేక హెలికాప్టర్లో యాదగిరిగుట్ట పెద్దగుట్టపైకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ అనురాగ్ జయంతి ఘన స్వాగతం పలికారు. సీఎంతో పాటు శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేంనరేందర్ రెడ్డి.. యాదాద్రికి చేరుకున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంప్రదాయ వేదపాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపది శ్రీశంకర విజయేంద్ర సర్వస్వతి స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. రూ.43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయ నగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో వేదపాఠశాల భవనం నిర్మించనున్నారు. వచ్చే రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించనున్నారు. అనంతరం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని సీఎం దర్శించుకున్నారు.

అనంతరం రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పై కప్పు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో నిర్మించనున్న రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఉదయం

# అడుగుకో అవినీతి తిమింగళం...



మొదటిపేజీ తరువాయి...

అక్రమార్కులను పట్టుకోవడానికి ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ కేసుల పర్యవసానాలు శూన్యంగా మారుతున్నాయి. ఇటీవల వెలువడిన గణాంకాల ప్రకారం, తెలంగాణ ఏసీబీ నమోదు చేస్తున్న కేసుల్లో నిందితులకు కోర్టుల ద్వారా శిక్షలు పడుతున్న రేటు అత్యంత నిరాశాజనకంగా ఉంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో శిక్షల శాతం కేవలం 20 నుండి 25 శాతం లోపే ఉంటోంది. అంటే, పట్టుబడిన ప్రతి పది మంది అవినీతి అధికారుల్లో కనీసం ఏడుగురు చట్టంలోని లోపాల ద్వారా క్లీన్ చిట్‌తో బయటకు వస్తున్నారు లేదా కేసులను దశాబ్దాల పాటు సాగదీసి సాక్ష్యాలు లేకుండా చేస్తున్నారు. ఈ సేఫ్ ఎగ్జిట్ భరోసాయే అధికారులను మరింతగా బరితెగించేలా చేస్తోంది. ఈ వైఫల్యానికి ప్రధాన కారణం ఏసీబీ దర్యాప్తులో కనిపిస్తున్న లోపాలు . పక్కా సాక్ష్యాధారాలను కోర్టుల ముందుంచలేకపోవడమే. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఆస్తుల విలువను కట్టేటప్పుడు దర్యాప్తు అధికారులు మార్కెట్ విలువను కాకుండా పాత రిజిస్ట్రేషన్ విలువను ప్రామాణికంగా తీసుకోవడం నిందితులకు మేలు చేస్తోంది. బెనామీల పేరిట ఉన్న ఆస్తులకు, సదరు అధికారికి ఉన్న ఆర్థిక సంబంధాలను చట్టబద్ధంగా నిరూపించడంలో విఫలమవుతోంది. దీనికి తోడు, కేసు నమోదైన తర్వాత చార్జ్‌షీట్ దాఖలు చేయడానికే ఏసీబీకి సంవత్సరాల సమయం పడుతుండటంతో కీలక సాక్ష్యాలు కనుమరుగవుతున్నాయి. పట్టుబడిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో మరియు న్యాయస్థానాల్లో విచారణ జరపడానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు రావడంలో జరుగుతున్న జాప్యం అవినీతి నిరోధక చట్టం ఆత్మను దెబ్బతీస్తోంది. ఉన్నతాధికారుల, రాజకీయ నాయకుల అండదండలు ఉన్న లంచగొండులకు ఈ శాంక్షన్లు రాకుండా తెరవెనుక పెద్ద ఎత్తున లాబీయింగ్ సాగుతుంది. ఒకవేళ ఏసీబీ గట్టిగా ప్రయత్నించి సస్పెండ్ చేయించినా, కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే వారు ట్రిబ్యునళ్లు లేదా కోర్టుల నుండి స్టేలు తెచ్చుకుని, తిరిగి అదే శాఖల్లో కీలకమైన పోస్టుల్లో కొలువుదీరుతున్నారు. జలమండలి కేసులోనూ గతంలో ఇలాంటి అనుభవాలే వెలుగుచూశాయి. అవినీతి అధికారులు తమ సంపాదనను కేవలం నగదు రూపంలో కాకుండా, ఇతర దేశాల్లో పెట్టుబడులు, క్రిప్టో కరెన్సీ లేదా సుదూర ప్రాంతాల్లో బినామీల పేరుతో భూములుగా మారుస్తున్నారు. ఏసీబీ వద్ద ఉన్న పాత తరం దర్యాప్తు పద్ధతులు ఈ ఆధునిక వైట్ కాలర్ నేరాలను ఛేదించలేకపోతున్నాయి. ఫోరెన్సిక్ ఆడిటింగ్ మరియు డిజిటల్ ఎవిడెన్స్ సేకరణలో ఏసీబీ బలోపేతం కాకపోవడం వల్ల, కోర్టుల్లో నిందితుల తరపు న్యాయవాదులు సాంకేతిక కారణాలతో కేసులను కొట్టివేయించగలుగుతున్నారు. దీనివల్ల పట్టుబడటం అనేది ఒక చిన్న ప్రమాదం మాత్రమే, శిక్ష పడటం అసాధ్యం అనే భావన అవినీతి తిమింగలాల్లో బలపడింది. ఏసీబీ కేవలం దాడుల నాటి హంగామాకే పరిమితం కాకుండా, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా ఏడాది లోపే నిందితుల ఆస్తులను జప్తు చేసే అధికారాలను పొందాలి. పట్టుబడిన వెంటనే ఆస్తులను ప్రభుత్వ పరం చేసే విధానం వస్తేనే భయం మొదలవుతుంది. ఏసీబీకి స్వయంప్రతిపత్తి కల్పించడంతో పాటు, ప్రాసిక్యూషన్ విభాగాన్ని అత్యున్నత స్థాయి న్యాయ నిపుణులతో బలోపేతం చేయాలి. అప్పుడే, లక్షల్లో జీతం ఉండి కోట్లలో ఆస్తులు కూడబెట్టే అధికారుల అక్రమ దాహానికి బ్రేకులు పడతాయన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# మమతా రూపొందించిన ఫుట్‌బాల్ శిల్పం.. కూల్చేసిన బీజేపీ ప్రభుత్వం



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ స్వయంగా రూపొందించిన భారీ ఫుట్‌బాట్ శిల్పాన్ని బీజేపీ ప్రభుత్వం కూల్చివేసింది. కోల్‌కతాలోని ప్రసిద్ధ సాల్ట్ లేక్ స్టేడియానికి గుర్తింపుగా ఉన్న ఈ శిల్పం శనివారం ధ్వంసం కావడం చూసి స్థానికులు నివ్వెరపోయారు. మమతా బెనర్జీ ఆలోచనతో రూపొందించిన ఆ శిల్పాన్ని 2017లో ఫీఫా అండర్-17 ప్రపంచ కప్‌కు ముందు ఏర్పాటు చేశారు. గత టీఎంసీ ప్రభుత్వపు చిహ్నమైన 'బిస్వా బంగ్లా' లోగో కూడా కూడా దీనిపై ఉన్నది.కాగా, మొండెంపై ఫుట్‌బాల్ ఉన్న ఈ స్టాట్యూపై పలు విమర్శలు కూడా వచ్చాయి. దీనిని ఆవిష్కరించినప్పటి నుంచి వివాదాస్పదంగా మారింది. ఈ విచిత్ర డిజైన్‌ను పలువురు ఫుట్‌బాల్ అభిమానులు ప్రశ్నించారు. అయినప్పటికీ అనేక ప్రతిష్టాత్మక ఫుట్‌బాల్ టోర్నీలకు ఆతిథ్యం ఇచ్చిన ఈ స్టేడియానికి ఒక గుర్తింపుగా అది నిలిచింది.మరోవైపు బెంగాల్‌లో బీజేపీ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారి, ఆ మరునాడే ఈ నిర్మాణాన్ని తొలగిస్తామని ప్రకటించారు. క్రీడల మంత్రి నిసిత్ ప్రమాణిక్ కూడా ఈ విషయాన్ని పునరుద్ఘాటించారు. ప్రఖ్యాత స్టేడియం సౌందర్యానికి ఆ 'వికృతమైన' నిర్మాణం ఏమాత్రం తగినది కాదని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వం ఈ శిల్పాన్ని కూల్చివేసింది. ఇటీవల ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ఆతిథ్యం ఇచ్చిన సాల్ట్ లేక్ స్టేడియం వీవీఐపీ గేటు సమీపంలో ఉన్న ఈ శిల్పాన్ని శనివారం ఉదయం తొలగించడం చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు. 'సాల్ట్ లేక్ స్టేడియం ముందున్న ఆ అసహ్యకరమైన నిర్మాణం గుర్తుందా? మాటిచ్చినట్లుగానే దానిని తొలగించాం' అని బీజేపీ నాయకురాలు కీయా ఘోష్ ట్వీట్ చేశారు.

# బొగ్గు గనిలో గ్యాస్ పేలుడు

మొదటిపేజీ తరువాయి...

ఈ సమయంలో 247 మంది కార్మికులు భూగర్భంలో పని చేస్తున్నట్లు రాష్ట్ర బ్రాడ్కాస్టర్ సిసిటివి దృశ్యాల ఆధారంగా శనివారం సవరించిన టోల్ను లో ధ్రువీకరించింది. " ఈ ప్రమాదంలో 82 మంది మృతి చెందగా, తొమ్మిది మంది గల్లంతయ్యారు. మొదట రాష్ట్ర మీడియా సంస్థ జిన్హువా ప్రారంభంలో ఎనిమిది మంది చనిపోయినట్లు నివేదించింది. అయితే 200 మందికి పైగా కార్మికులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రస్తుతం మరణాల సంఖ్య పెరిగింది. చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ ఈ విపత్తుపై స్పందిస్తూ .... ఈ విషాదం మళ్లీ జరగకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిన్హువా ప్రకారం .... ప్రమాదానికి కారణాలేమిటి, కఠినమైన జవాబుదారీతనంపై సమగ్ర దర్యాప్తును ఆదేశించారు. గాయపడినవారికి చికిత్స చేయడంలో, శోధన, రెస్క్యూ కార్యకలాపాలను నిర్వహించడంలో అధికారులు "ఏ ప్రయత్నాన్ని విడిచిపెట్టవద్దు" అని పిలుపునిచ్చారు. శనివారం రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. గత రెండు దశాబ్దాలుగా బొగ్గు గని మరణాలను తగ్గించడంలో చైనా గణనీయమైన పురోగతిని సాధించింది. 2000ల ప్రారంభం నుండి మరింత కఠినమైన భద్రతా నిబంధనలు మెరుగైన కార్యాచరణ పద్ధతుల ద్వారా గ్యాస్ పేలుళ్లు, వరదలు వల్ల మరణాలలో గణనీయమైన తగ్గింపులను సాధించింది. అయితే, లిషెన్యు పేలుడు మిగిలి ఉన్న ప్రమాదాల బలమైన రిమైండర్ను సూచిస్తుంది. ఈ సంఘటన గత పదేళ్లలో చైనాలో నివేదించబడిన అత్యంత ఘోరమైన బొగ్గు గని విపత్తులలో ఒకటిగా పరిగణించబడుతుంది.

# పొంగులేటి భవిష్యత్తు.. చర్లపల్లి జైలుకే అంకితం..



## దాసోజు శ్రవణ్ ధ్వజం

హైదరాబాద్:బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన అహంకారపూరిత, అవహేళన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర గానీ, ఇక్కడి ప్రగతి ప్రస్థానం గానీ తెలియని పొంగులేటి.. ఒక బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి నిస్సిగ్గుగా, చిల్లర జ్యోతిష్యాలు చెప్పడం హాస్యాస్పదమని మండిపడ్డారు.పొంగులేటి.. కొత్తగా జ్యోతిష్యం ఏమైనా నేర్చుకున్నావా? అని దాసోజు శ్రవణ్ ఎద్దేవా చేశారు. మా పొలిటికల్ ఫ్యూచర్ గురించి మాట్లాడే నైతిక అర్హత నీకెక్కడిది పొంగులేటి అని మండిపడ్డారు. సలు నీ ఫ్యూచర్ ఏంటో నీకు తెలుసా.. త్వరలోనే మీ అవినీతి లీలలన్నీ బట్టబయలై, జైలు ఊచలు లెక్కబెట్టడమే నీ ఫ్యూచర్ అని వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన తాత్కాలిక అవినీతి సామ్రాజ్యాన్ని బద్దలు కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. నువ్వు చేస్తున్న అక్రమాలు, వెనుక ఉండి నడిపిస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియా దందాలకు.. నీ ఫ్యూచర్ మరో రెండేళ్లు దాటితే చర్లపల్లి జైల్లోనే ఉంటుంది. రాసి పెట్టుకో అని హెచ్చరించారు.కళ్లు తెరిచి చూడు పొంగులేటి.. కుంభకర్ణ నిద్రపోతున్నావా అని మండిపడ్డారు. పదేళ్లలో ఒక్క మెట్రో స్టేషన్ కూడా కట్టలేదని బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడానికి సిగ్గుండాలని అన్నారు. అసలు కళ్లు ఉండి చూస్తున్నావా, లేక అధికార అహంకారంతో కళ్లు పూర్తిగా మూసుకుపోయాయా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు అంతర్జాతీయ స్థాయి మెట్రో ప్రాజెక్టును తెచ్చి, రికార్డు సమయంలో ఫేజ్-1 పూర్తి చేసి చూపించింది నాటి కేసీఆర్ ప్రభుత్వం అని గుర్తుచేశారు. హైటెక్ సిటీ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో ఫేజ్-2 కి సంబంధించిన అన్ని ప్రణాళికలు, రూట్ మ్యాప్‌లను సిద్ధం చేస్తే.. ఈరోజు అధికారంలోకి వచ్చిన మీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఎల్‌డటీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థను బెదిరించి, బ్లాక్‌మెయిల్ చేసి ప్రాజెక్టులను అతలాకుతలం చేస్తుంది నిజం కాదా? దీనికి ఏం సమాధానం చెబుతావని నిలదీశారు. ఫ్యూచర్ సిటీ కాదు.. అది 'ఫేక్' సిటీ.. ల్యాండ్ మాఫియా అడ్డా అని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. ప్రపంచ దేశాలు మెచ్చేలా, ఉపాధి కల్పనే ధ్యేయంగా నాడు కేసీఆర్ తెచ్చిన గ్రీన్ ఫీల్డ్ ఫార్మా సిటీని రద్దు చేసి.. ఈరోజు 'ఫ్యూచర్ సిటీ' అనే రంగుల ప్రపంచం పేరుతో మీరు చేస్తోంది ఏంటి?అని ప్రశ్నించారు. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పేద ప్రజల, గిరిజనుల, రైతుల నోళ్లు కొట్టి వారి భూములను అక్రమంగా లాక్కోవడమే మీ ఫ్యూచర్ సిటీ వ్యూహమా? అని నిలదీశారు. ఫ్యూచర్ సిటీ ముసుగులో వేల కోట్ల రూపాయల అవినీతికి, ల్యాండ్ పూలింగ్ స్కామ్‌లకు తెరలేపారని అన్నారు. నాదర్‌గుల్, లగచర్లలో రైతులను బెదిరించి, వారిపై దాడులు చేసి అక్రమ కేసులు బనాయించి, వారిని వేధిస్తున్న మీ నిరంకుశత్వంపై ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని అన్నారు. మీ భూ కబ్జాలు, మీ ఎ×ూా పాలసీ పేరుమీద ఇండస్ట్రియల్ మాఫియా దందాలన్నీ త్వరలోనే ఆధారాలతో సహా బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి.. మీ ఇద్దరి ఫ్యూచర్ జైల్లోనే! ఇందులో ఎలాంటి సందేహం లేదని దాసోజు శ్రవణ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో హరీష్ రావు, కేటీఆర్ ఉంటారని తెలిపారు. హరీశ్ రావు, కేటీఆర్ తెలంగాణ జాతిపిత కేసీఆర్‌కు రెండు కళ్ళు అని పేర్కొన్నారు. రాష్ట్ర అస్తిత్వం కోసం, స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమ కాలం నుంచి ప్రాణాలైనా అర్పించేందుకు సిద్ధపడిన కడిగిన ముత్యాల్లాంటి నాయకులు. తెలంగాణ చరిత్ర పుటల్లో వారి పేర్లు శాశ్వతంగా, సువర్ణాక్షరాలతో నిలిచిపోతాయి. అది వారి అజేయమైన ఫ్యూచర్ అని స్పష్టం చేశారు. కానీ మీ ఫ్యూచర్ ఏంటి పొంగులేటి? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల సంపదను దోచుకుంటున్న దోపిడీదారులుగా, రాష్ట్రాన్ని రియల్ ఎస్టేట్ మాఫియాకు తాకట్టు పెట్టిన దగాకోరులుగా మీ పేర్లు చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతాయని అన్నారు. మీకు జైలే ఫైనల్ ఫ్యూచర్! అని ఎద్దేవా చేశారు. మీ అక్రమ పాలనకు, దగాకోరు రాజకీయాలకు ఇంకో రెండేళ్లు మాత్రమే గడువు ఉందని దాసోజు శ్రవణ్ హెచ్చరించారు. ఎంత ఎంజాయ్ చేస్తావో చేసుకో, ఎంత దోస్తావో దోచుకో పొంగులేటి.. ఆ తర్వాత ప్రజల పక్షాన ప్రతి పైసా లెక్క తేలుస్తాం.. మీ నుండి కక్కిస్తామని అన్నారు. మిమ్మల్ని చర్లపల్లి జైలు ఊచలు లెక్కపెట్టించడం ఖాయమని వ్యాఖ్యానించారు.

# ఇరాన్‌ను దెబ్బతీశాం..

మొదటిపేజీ తరువాయి...

ఇరాన్‌ను అణ్వాయుధం తయారు చేయకుండా తాము అడ్డుకున్నామని, తమ చర్యలు లేకపోతే ఆ దేశం ఇప్పటికే అణుబాంబు సంపాదించి ఉండేదని అన్నారు. "వారికి ఎప్పటికీ అణ్వాయుధం ఉండదు. మేం దానిని ఆపాం" అని ఆయన పునరుద్ఘాటించారు. ఇరాన్‌తో వ్యవహారం పూర్తయిన వెంటనే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు ఒక్కసారిగా పడిపోతాయని ట్రంప్ జోస్యం చెప్పారు. ఇరాన్‌ను "ప్రపంచంలోనే ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న నంబర్ 1 దేశం"గా అభివర్ణించిన ఆయన, 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా సమస్యలు సృష్టించేందుకు ఇరాన్ డబ్బు ఖర్చు చేస్తోందని, కానీ అది ఇకపై జరగదని హెచ్చరించారు. ప్రస్తుతం అమెరికా సైన్యం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనదని, తమ సైనిక సామగ్రికి సాటిలేదని కొనియాడారు. తన హయాంలో అమెరికా ప్రపంచ వేదికపై గౌరవాన్ని తిరిగి నిలబెట్టుకుందని, బైడెన్ పాలనలో దేశం బలహీనపడిందని విమర్శించారు. ప్రపంచ ఉద్రిక్తతల మధ్య కూడా తన విధానాల వల్లే అమెరికా ఆర్థిక వ్యవస్థ బలపడిందని, డోజోన్స్ సూచీ 50,702 పాయింట్ల మార్కును తాకిందని గొప్పగా చెప్పారు. ర్యాలీలో వలసలు, నేరాలు, పన్ను కోతలపై ప్రధానంగా మాట్లాడినప్పటికీ, ట్రంప్ పదేపదే విదేశాంగ విధాన అంశాలను ప్రస్తావించారు.

# ఏఐ కాప్ రైటర్... యాప్ ను ఆవిష్కరించిన సజ్జనార్

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్ : పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ 'హైదరాబాద్ నగర పోలీస్' మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భాషాపరమైన ఇబ్బందులు కలగకుండా, వారి ఫిర్యాదులను త్వరితగతిన, కచ్చితత్వంతో నమోదు చేసేందుకు దేశంలోనే తొలిసారిగా 'ఏఐ కాప్‌రైటర్' అనే కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ఏఐ కాప్‌రైటర్ యాప్‌ను హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆవిష్కరించారు. అనంతరం దాని పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీని ద్వారా 10కి పైగా భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసే అవకాశం ఉందని అన్నారు. చెప్పిన విషయాలను వెంటనే టెక్స్ట్‌గా మార్చి అనువదించవచ్చని చెప్పారు. ఫిర్యాదు వివరాలు ఆటోమేటిక్‌గా పీడీఎఫ్ రూపంలో సేవ్ అయ్యే సదుపాయం ఉందని తెలిపారు. వలస కార్మికులు, పర్యాటకులు, మహిళలు, వృద్ధులకు పెద్ద ఊరట లభిస్తుందని చెప్పారు. న్యాయానికి భాష అడ్డంకిగా ఉండకూడదన్న లక్ష్యంతో ఏఐ వినియోగిస్తున్నట్లు చెప్పారు. మొదట హైదరాబాద్ పరిధిలోని 80కి పైగా పోలీస్ స్టేషన్‌లలో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఎఫ్ఐఆర్ ప్రక్రియను వేగంగా, కచ్చితత్వంతో పూర్తి చేసేందుకు ఈ యాప్ దోహదపడుతుందని సజ్జనార్ పేర్కొన్నారు. బ్లూక్లౌడ్ సొల్యూషన్స్ సహకారంతో యాప్ రూపకల్పన చేసినట్లు చెప్పారు.

# కూలిన చీతా హెలికాప్టర్..

మొదటిపేజీ తరువాయి...

3వ ఇన్‌ఫాంట్రీ డివిజన్‌కు చెందిన మేజర్ జనరల్ సచిన్ మెహతా కూడా ఆ చాపర్‌లో ఉన్నారు. ముగ్గురికీ గాయాలు అయినట్లు అధికారులు వెల్లడించారు. అయితే మేజర్ జనరల్ మెహతా.. కూలిన చాపర్ వద్ద ఓ సెల్ఫీ దిగారు. ఆ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కొండమీద రాళ్ల మధ్య .. కూలిన చాపర్ వద్ద కూర్చున్న ఫోటో షేర్ అవుతోంది. ప్రాణాలతో బయటపడడం ఓ మెరాకిల్‌గా భావిస్తున్నారు. పర్వత శ్రేణుల్లో భిన్నమైన వాతావరణం ఉంటుంది, అలాంటి వెదర్‌లో వయసు మళ్లిన చీతా చాపర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన పట్ల అధికారిక దర్యాప్తునకు ఆదేశించారు. 1970 దశకంలో తొలిసారి చీతా హెలికాప్టర్లను వినియోగించారు. 1984లో చేపట్టిన ఆపరేషన్ మేఘదూత్ కోసం ఈ హెలికాప్టర్లను వాడారు. సియాచిన్ గ్లేసియర్ వద్ద పాకిస్థానీ సైనికులను ఈ చాపర్లతో ఎదుర్కొన్నారు. అయితే గతంలోనూ పలు సందర్భాల్లో చీతా చాపర్లు నేలకూలాయి. అనేక మంది పైలెట్లు ప్రాణాలు కోల్పోయారు. చీతా హెలికాప్టర్‌లో అయిదుగురు ప్రయాణించవచ్చు. హై ఆల్టిట్యూడ్ ఫ్లయింగ్ చాపర్స్‌లో దీనికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకత ఉన్నది.

# దేశవ్యాప్తంగా భానుడి భగభగలు

మొదటిపేజీ తరువాయి...

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, రాజస్థాన్‌లలోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని ఐఎండీ వెల్లడించింది. విదర్భ, ఆంధ్రాలోని తీరప్రాంతం, యానాం, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలోనూ వడగాలులు వీచే అవకాశముందని తెలిపింది. శుక్రవారం ఉదయం దాదాపు 11 గంటల సమయానికి నమోదైన ఉష్ణోగ్రతల ప్రకారం.. ప్రపంచంలోనే 50 అత్యంత వేడి నగరాలన్నీ భారత్‌లోనే ఉన్నాయి.ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్‌ఈగణాంకాలను వెల్లడిం చింది. జాబితాలోనిసగంనగరాలు ఉత్తరప్రదేశ్‌లోనివేకావడం గమనా ర్హం. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, బీహార్, తెలంగాణ, హర్యానా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలూ ఇందులో ఉన్నాయి.

# బాదుడే.. బాదుడు..

మొదటిపేజీ తరువాయి...

ఆ ఏడాది మార్చి 22 నుంచి ఏప్రిల్ 16 వరకు 14 సార్లు ధరలు పెంచి, పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు దాదాపు రూ.10 భారాన్ని మోపారు. అప్పట్లో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర 110 డాలర్లను దాటడం కారణంగా చూపించారు. ప్రస్తుతం కూడా పశ్చిమ ఆసియా ఉద్రిక్తతలు, హోర్ముజ్ జలసంధి ద్వారా సరఫరా అంతరాయం, ఇరాన్‌పై అమెరికా నేతృత్వంలోని ఆంక్షలు, రష్యా సరఫరా తగ్గింపు వంటి అంశాలను ప్రభుత్వం కారణాలుగా పేర్కొంటోంది. ఇంధన ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిరంతర ధరల పెంపుతో ప్రజల జీవన వ్యయం పెరుగుతుండగా, దేశవ్యాప్తంగా నిరసనలు కూడా తీవ్రతరమవుతున్నాయి.

# బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు..

మొదటిపేజీ తరువాయి...

కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఒక్క మెట్రోస్టేషన్ కూడా ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా కొత్త నగరాన్ని నిర్మిస్తోందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబం ఫాంహౌస్‌లు కట్టుకుందని.. కానీ తాము రాష్ట్ర భవిష్యత్తు కోసం ఫ్యూచర్ సిటీ కడుతున్నామని ఉద్ఘాటించారు. మూసీప్రక్షాళన, లగచర్ల ఇండస్ట్రీస్‌కు బీఆర్ఎస్ నేతలు అడ్డుపడ్డారని ఆగ్రహించారు. యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నాలను కుట్రలతో అడ్డుకున్నారన్న ÷ర్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశం గర్వించే విధంగా తాము ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు రాజకీయ భవిష్యత్తు ఖతం చేయాలని బీఆర్ఎస్ నేతలే చూస్తున్నారని సెటైర్లు గుప్పించారు.

# ఆదిమ గిరిజనుల అభివృద్ధికి జనభాగీదారి అభియాన్

**ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి**



**జననినాదం,సిర్పూర్(యు),జైనూర్ 23:** ఆదిమ గిరిజనుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పీఎం జన్‌మన్ కార్యక్రమం కింద "జనభాగీదారి అభియాన్"ను అమలు చేస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి తెలిపారు. ఈ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకుని వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి సాధించాలని ఆమె కోరారు. జైనూర్ మండలం రాసిమెట్ట గ్రామపంచాయతీ పరిధిలోని మంగూగూడ గ్రామంలో శనివారం జనభాగీదారి అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా అధికారులు కృషి చేయాలని డిప్యూటీ డైరెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఏటీడీఓ, ఎన్ఎస్ఆర్పీ ఉయిక శంకర్, చౌహాన్ రవీందర్, ఉపాధ్యాయులు విజేందర్, ఉత్తమ్, భీంరావ్, సాంబాజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారుల సమీక్ష



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 23:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 2 పర్యటన నేపథ్యంలో కెరమెరి మండలం కొరారి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తగూడలో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమ స్థలాలను ఎస్పీ నితికా పంత్ శనివారం పరిశీలించారు. అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్‌తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టాలని, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ స్థలాలు, రహదారుల మరమ్మతులు, తాగునీరు, విద్యుత్, బారికేడింగ్, ట్రాఫిక్ మళ్లింపు వంటి అంశాల్లో శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిశీలనలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్‌తో పాటు పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన మల్కాపల్లి గ్రామస్తులు



**జననినాదం,కాసిపేట 23:** మండలంలోని మల్కాపల్లి గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్రంగా అల్లాడుతున్నారు. నెలల తరబడి నీటి సమస్యను గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి దూరంగానే ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో శనివారం గ్రామస్తులు రోడ్డుపైకి వచ్చి ఖాళీ నీళ్ల బిందెలతో నిరసన తెలిపారు. తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని, గ్రామంలో శాశ్వతమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తూ పాలకులు చేతులు ఎత్తేసిన తరహా పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో పడిగెల మహేందర్, బీజేపి నాయకులు, గ్రామ యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# దైనందిన జీవితంలో వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**





**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 23:** ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కొంత సమయం వ్యాయామం, యోగ కు కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజన క్రీడా ముగింపు కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంతరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్ రమేష్, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 18వ తేదీన ఫిట్ డయాక్టివ్ తెలంగాణ, మారథాన్ - ఫిజికల్ లిటరసీ, 19వ తేదీన కెరీర్ & స్కిల్ డెవలప్మెంట్ - ఎం పవర్ స్కిల్స్, ఎం పవర్ ఫ్యూచర్, 20వ తేదీన యూత్ లీడర్ షిప్ సమ్మిట్, 21వ తేదీన ప్లే & పార్టిసిపేట్ - స్పోర్ట్స్ డే, 22వ తేదీన సర్వ్ & సపోర్ట్ - యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ, 23వ తేదీన ఉద్యోగ సాధన - కనెక్టింగ్ టాలెంట్ విత్ ఆపర్చునిటీస్ వంటి కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలలో వివిధ జిల్లా శాఖల అధికారులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యకర జీవనశైలి, యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడం, మాదకద్రవ్యాల నియంత్రణ, నైపుణ్యాభివృద్ధి, ప్లాస్టిక్ రహిత సమాజం తదితర అంశాలపై చర్చలు, చిత్రలేఖన పోటీలు, సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికల అందజేత, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక కార్యక్రమాలు, స్పోర్ట్స్ డే వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని విభాగాలలో విజయవంతం చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం చిత్రలేఖనం, క్రీడ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు వంటి అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, యువత యువకులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్ కు మరమ్మతులు



**జననినాదం,తిర్యాణి 23:** ఎదులపాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నహరిదిపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్యపై గ్రామస్తులు సర్పంచ్ మడావి పార్వతీ అంబారావు దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించారు. గ్రామంలోని మెండ్రపు శేఖర్ ఇంటి వద్ద ఉన్న త్రాగునీటి బోర్ పని చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు. సర్పంచ్ పార్వతీ అంబారావు తక్షణమే చర్యలు తీసుకొని బోర్‌ను రిపేర్ చేయించారు. దీంతో గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య నుంచి ఉపశమనం లభించింది. బోర్ పునరుద్ధరణ తర్వాత గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొట్టే అశోక్, వార్డ్ సభ్యులు మంగ వసంత, మాజీ ఎంపీటీసీ కోట్నాక యశ్వంత్‌రావు, చెంది భీమయ్య, చేదం భీమలింగు, చెంది ప్రసాద్, బద్రి చెంద్రయ్య, మెండ్రపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్థం అయిన రోజు!!



**ఒక విషయాన్ని ఎక్కువ అర్థం చేసుకోవాలి అర్థం కూడా చేసుకోలేకున్నారు అందుకు ఓ చిన్న కథ.**

సాయంత్రం వేళ స్కూల్ నుంచి ఇంటికి రాగానే చిరుతిండ్లు తిని వాసరులో రాసుకుంటూ ఉండి అంజలి ఒకసారి గా శరీరం లో కొన్ని చోట్ల చాలా బాధ కరంగా ఉంది శరీరం లో ఏదో మార్పు వచ్చినట్టు అనిపించింది అమ్మ కు చెప్పగానే ఆమె సంతోషించింది గడియారం వైపు చూసి సమయాన్ని తేదీ నీ చూసి అంజలి నీ ఇంటి లోపల కి తీసుకుని వెళ్లి ఓ గది లో ఉ ంచి కొద్దీ సేపు అయ్యాక స్నానం చెప్పించింది. మరుసటి రోజు ఇరుగు పొరుగు వారికీ తెలియజేసింది కొన్ని రోజులకు బంధువులు వచ్చారు హడావిడి హడావిడి గా కార్యక్రమం చేశారు అంజలి కి అర్థం అవ్వలేదు ఏంటి అని అమ్మ నీ అడిగితే అని అవే తెలుస్తాయి లే అని చెప్పింది.ఆ కొన్ని రోజులు ఎక్కడికి వెళ్ళనివ్వలేదు ఏ వస్తువును తాకనిచ్చానూ లేదు బయట వారితో మాట్లాడనించాను లేదు చీకటి లో ఉన్నట్లు అయ్యింది అంజలికి. నెలలు గడిచే కొద్దీ అంజలి కి అని విషయాలు అర్థం అవుతున్నాయి.తనకు వాళ్ళ కు చాలా భేదం అనిపించింది అంజలి కి నెలసరి లో ఉన్నప్పుడు ఆమె ఇంట్లో పనులు చేసినట్టు హుషారుగా ఉన్నట్టు అంజలి కొంచం కూడా ఉండేది కాదు మూడు రోజులు పట్టు చాలా బాధను చూసేది అమ్మ నీ అడిగితే నువ్వు నేను ఒకటే గా నువ్వు ఎందుకు అమ్మ నీ పనులే కాకుండా ఇంట్లో అందరి పనులు చేస్తావ్ ఈ సమయం లో ఒక రోజు అయినా విశ్రాంతి తీసుకోవచ్చు గా అని అమ్మ బదులు ఇస్తు నీకే కాదు అంజు నాకు నెలలో ఒకే రోజు చాలా బాధను చూస్తాను దానిని బాధ అనడం కంటే నరకం తో పోలిస్తే మేలు ఏమో శరీరం లో ప్రతి చోట నొప్పి గానే ఉంటుంది. ఇంట్లో వాళ్లకు ఇది మామూలేగా అనిపిస్తుంది ఆ బాధ మనకు తెలుస్తుంది నెలసరి సమయం లో ఎలా ఉంటుంది అని నాకు విశ్రాంతి తీసుకోవాలి అని ఉంటుంది కానీ ఒంట్లో ఏ భాగం దానికి సహాయపడదు కుదురుగా కూర్చునా ప్రాణం విలవిల లాడుతుంది అంత నొప్పి ఉంటుంది మొన్న పాకీటీ అక్క రక్తస్రావం తో ఎంత బాధను చూసిందో ఏడుస్తూ చెప్పింది హాస్పిటల్ కి వెళ్లి వచ్చింది మరి. జలుబు వచ్చిన జ్వరం వచ్చిన తిన్నావా మాత్రలు వేసుకున్నావా అని ఇంట్లో వాళ్ళు అడుగుతారు కానీ మన ఒంటి సమస్య వచ్చినప్పుడు పట్టించుకోరు చాలా మంది మగవాళ్ళకు ఎన్ని రోజులు ఈ నెలసరి ఉంటుంది ఎప్పుడు వస్తుంది అని కూడా తెలియదు మీ నాన్న తో సహా తెలియదు అని కాదు మనకు అవసరం ఏమి అని వదిలేసారు ఆడవాళ్ల సమస్య గురించి తెలుసుకోవాలి మనం అనే ఆలోచన ఏ పోనన లేదు ఈ సమయంలో మనల్ని ఏమి పట్టించుకుంటారు. అంజలి లో చాలా ప్రశ్నలు లో చోటు చేసుకున్నాయి మొదటిసారి అందరికి ఆనందం నీ ఇచ్చిన రోజులు గడిచే కొద్దీ తనని కట్టడి చేసింది అని అనిపించింది అప్పటిల లేదు చాలా మార్పు లు వచ్చాయి ఆలా ఉండాలి ఇలా ఉండాలి అని కాంక్షలు ఎక్కువ ఉన్నాయి. అని మెల్ల మెల్లగా అలవాటు అయ్యాయిఅంజలి వాళ్ళ అమ్మ వాళ్ళ పుట్టింటికి వెళ్ళింది. రెండు రోజులో వచ్చేస్తాను అని అంజలి కి హాస్టల్ నుంచి ఇంటికి ఆ సమయం లోనే వచ్చింది మొదటి రోజు కాలేజీ కబుర్లు అని నాన్న తో చెప్పడం లో గడిచిపోయింది. హాస్టల్ లో ఉన్న అమ్మాయి గా ఉదయం లేటు గా లేచింది. ఇంట్లో ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయి. తిన్న ప్లేట్స్ కాసావు అమ్మాయి లు ఇంత వరకు నిద్ర పోవచ్చు టైమ్ చూడు కాఫీ చెయ్యి వెళ్లి చెప్పి స్నానకి వెళ్ళాడు సుబ్బారావు. కాఫీ చేసి తమ్ముడు నీ నిద్ర లేపింది వాళ్ళ నాన్న వచ్చి తమ్ముడు నీ ఎందుకు లేపావు మీ అమ్మ ఊరికి వెళ్ళింది గా ఈ రోజు స్కూల్ కు ఏమి వెలుతాడు లే నువ్వు వచ్చావ్ ఎలానో సెలవు పెడుతాడు అని అంటాడు పద్దేడు నాన్న వెళ్ళ నివ్వండి ఇంకా కొన్ని రోజులు ఉంటాను గా అంజలి అంటుంది నిద్ర వస్తుంటే పాడుకోపో నానా అంటాడు సుబ్బారావు. ఇంట్లో తను చెయ్యవలసిన పని అంత చేసేసి తరువాత తమ్ముడు తో కాలక్షపం చేస్తుంది రోజు గడుస్తుంది.
తెల్లవారుజామున నాలుగు గంటలకు సమయం అవుతుంటుంది. పీరియడ్స్ అని అర్థం అర్థం అయింటాయి. చాలా బాధ గా ఉ ంటుంది ఎప్పుడు లేంది నిద్ర పోలేక అటు ఇటు అటు ఇటు బోర్ల పొడుతూ ఉంటుంది. తెలువరుతుంది ఆ లోపు ఇంకా పిల్లలు లెవా లేదు అని అంజలి నీ లేపుతాడు మొదటగా అంజలి మెలుకువగానే ఉంటుంది నాన్న వాటర్ పెట్టు స్నానం చెయ్యాలి అంటే నీకు ఏమి అయ్యింది అని సుబ్బారావు అడిగితే పీరియడ్స్ లో ఉన్న నాన్న ఏమి బాగాలేదు అంటుంది అంజలి సరిపోయింది అయితే నీ పని నువ్వు చేసుకోలేవా హాస్టల్ వేసి చాలా గారాబం ప్రతి నెల ఉండేదే గా కొత్త గా నా వినటానికి నువ్వు మీ అమ్మ లనే తయారు అవుతున్నావ్ అంజలి పని చెయ్యకుండా నా చిన్నప్పుడు మీ నాన్నమ్మ మీలా ఇలా వంకలు చెప్పేది కాదు పెళ్లి అయ్యాక మీ అమ్మ ఇప్పుడు నువ్వు చెప్పేది వింటున్న అంటాడు సుబ్బారావు అంటూ బయటకు తండ్రి నుంచి అలాంటి మాటలు ఊహించని అంజలి ఒకసారి గా లేచి కూర్చుంటుంది తన తండ్రి మాటలకూ షాక్ అయ్యినట్టు.వాళ్ళ నాన్న మాటలు ముందు అంజలి శరీరం నొప్పి పెద్దగా అనిపించలేదు లేచి స్నానం చేసి తన శరీరం తనకు సహకరించకున్నా నిన్న లనే ఇంట్లో పని చేసింది.అంజలి కి వాళ్ళ అమ్మ మాటలు గుర్తుకు వచ్చాయి శరీరం బయట కనబడే గయానికి కనిపించే దెబ్బ మీద జాలి పాడుతారు కానీ మన శరీరం లో ప్రతి నెల మనం చూసే నరకం గురించి వీళ్లకు ఏమి తెలిసి ఉండదు అని అన్నట్టు జ్ఞాపకం చేసుకుంటుంది అమ్మ ను ఎలా చూసేవాడు ఇలాంటి అప్పుడు ఎలా ఉన్న ఆమె ఇంట్లో అందరికి కావాల్సినవి చూసుకోవల్సిందే కానీ తన ఆరోగ్యం గురించి ఆలోచిరా ఇన్ని సంవత్సరాలు ఎలా తన బాధ ను ఓర్చుకుందా అని తన మనసు చీవుక్కుమానదిఆ రోజు సాయంత్రం వేలకు అంజలి అమ్మ ఇంటికి వచ్చింది గది లో పడుకున్న అంజలి నీ చూసి పరిస్థితి అర్థం చేసుకొని హాట్ వాటర్ ప్యాకెట్ తెచ్చి ఇచ్చింది ఎలా ఉంది అని అడుగుతూ కాసేపు మాట్లాడి తినటానికి ఏమి అయినా చేసేదా అంటూ వంట గది లోకి వెళ్ళి పోయింది అమ్మ అమాయకపు ప్రేమ చూసి చిన్నగా నవ్వింది. రాత్రి భోజనం కు అంత కూర్చున్నారు అంజలి ఇంకా రాలేదా పొద్దున్న నుంచి గది లో ఉంది అనే నాన్న మాటలు వినిపించి బయట కు వచ్చి ఇబ్బంది గానే కూర్చుంటుంది. తమ్ముడు టీవీ లో ఛానెల్ మారుస్తూ ఉంటే ఒకటి ఉంచవు మారుస్తూనే ఉంటావా అనే వాళ్ళ నాన్న అరుపు తో ఏదో ఒకటి లే అని ఓ ఛానెల్ పెట్టి కూర్చున్నాడు డాక్టర్స్ ప్రోగ్రామ్ టీవీ లో రన్ అవుతుంది అంజలి కి వాళ్ళ నాన్న కొత్త గా కనిపించడం మొదలు పెట్టాడు.
నమస్తే ఇ=.వివేక్ గారు అంటూ మొదలు పెట్టి ప్రేక్షకులకు ఇంట్రడక్షన్ చేశారు మనం ప్రశ్నలు మొదలు పెడదాం అంటూ అడిగారు ఇంటర్వ్యూ చేసే వ్యక్తి సరే అన్నట్టు తల ఆడించాడు ఎతీ చాలా మంది ఆడవాళ్ళ కు ప్రతి నెల ఉండే సమస్య మీద ఈ రోజు మనం మాట్లాడుతున్నాము చాలా మంది మగవాళ్ళ కు పెద్ద సమస్య గా పరిగణించని ఆ సమస్య గురించి వారి కు అర్థం కావటానికి కొన్ని ప్రశ్నలు అడిగితే జవాబు ఇవ్వటానికి ఈ రోజు ఇలా మీ తో అని ఎతీ గారు వారం వారం వీక్లీ పేపర్ లో చూస్తూ ఉంటాం చాలా మంది ఆడవాళ్లు వారి ఋతుస్రావ సమయంలో ( పీరియడ్స్) కొన్ని సమస్య లతో బాధ పడుతుంటారు చదువుతు ఉంటాం మనం ఒక్కొక్కరి కి ఒకో సమస్య ఉంటుంది ఆ సమయంలో ఎందుకు అంటారు అందరూ పేపర్స్ లో చూసి చదివి తెలుసుకునే వాళ్ళు అందరు కావచ్చు కొంతమంది కోసం అని ప్రశ్న ముగిస్తూ యాంకర్ప్రశ్న కు సమాధానం ఇస్తూ ఋతుస్రావం అనేది మహిళా జీవితంలోని సహజ అధ్యాయం మహిళా జీవితంలో ఋతుస్రావం అనేది సహజమైన శారీరక ప్రక్రియ సాధారణంగా అమ్మాయిలకు ఋతుస్రావం పది నుంచి పదిహేను సంవత్సరాల వయస్సు మధ్య ప్రారంభమవుతుంది. మొదటిసారి వచ్చినప్పుడు భయం, అయోమయం కలగడం సహజం. ఆ సమయంలో శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. ఋతుస్రావం ప్రతి నెల ఒకసారి వస్తుంది. ఒక్కోసారి మూడు నుంచి ఏడు రోజుల వరకు రక్తస్రావం జరుగుతుంది. ఎక్కువగా నాలుగు నుంచి ఐదు రోజులు సాధారణంగా ఉంటుంది. మొదటి రెండు రోజులు కడుపు నొప్పి, నడుము నొప్పి, అలసట ఎక్కువగా ఉండవచ్చు. కొందరికి చిరాకు, బాధ, భావోద్వేగాల మార్పులు కనిపిస్తాయి. ఇవన్నీ హార్మోన్ల మార్పుల వల్లే కలుగుతాయి.ఆ మాటలు వింటున్న అంజలి నాన్న తన వైపు ఒకసారి చూసి మతి మాటలు వినడం మొదలు పెట్టాడు. ఈ సమయంలో శరీరానికి విశ్రాంతి అవసరం. పోషకాహారం తీసుకోవడం, శుభ్రత పాటించడం ఎంతో ముఖ్యం. మన ఇంట్లో ఆడవాళ్ల ను అప్పుడు మనమే అర్థం చేసుకోవాలి.మన తరువాతి ప్రశ్న మహిళలో ఎన్ని సంవత్సరాలు ఋతుస్రావం ఉంటుంది ఈ ప్రశ్న చాలా మంది అడిగారు కొంతమంది ఎందుకు అని కూడా రాసి తెలిపారు ముందే ఆగిపోవడం నెలలు గడిచిన పీరియడ్స్ కాకపోవడం వాటికీ కారణం లు అని అడిగారు?
సమాధానం ఇస్తూ ముప్పై ఐదు నుంచి నలభై సంవత్సరాల వరకు కొనసాగుతుంది అని చెబుతుండ గా కరెంటు పోతుందిలాంతర్ ఎక్కడ ఉంది బ్యాటర్ చూడు అంటూ ఆ చీకటిలో ఒకరి అరుపులు ఒకరికి వినిపిస్తున్నాయి ఎవరు ఏమి అంటున్నారో ఎవరికీ వినిపించలేదు లాంతర్ వెలిగించి టేబుల్ మీద పెట్టింది కరెంటు ఇప్పుడే పోవాలా అని సుబ్బారావు టీవీ స్విచ్ ఆఫ్ చేసాడు అంజలి బయట కు వెళ్లి కూర్చుంది.ఇప్పుడు ఎలా ఉంది అంజలి అని అడుగుతూ తన దగ్గర వచ్చి కూర్చున్నాడు పద్దేడు ఫస్ట్ డే కొంచం బాగుండదు మరి మామూలే నాన్న అంటుంది.
హ ప్రతి నెల ఇలానే ఉంటుందా అని మరి అడిగాడు హ నాన్న ఒకోసారి ఎక్కువ నొప్పి కూడా ఉంటుంది. టీవీ లో చెప్పినట్టు మాకు ఎవరు అయినా ఎక్కడ అయినా చెప్పినట్టే తెలుస్తాయి దాపరికం ల దచేస్తూ ఉంటే మాకు ఎలా అర్థం అవుతాయి మీ సమస్య లు మాట దాటస్తూ మీ అమ్మ కూడా ఎప్పుడు చెప్పాను లేదు నాకు బాగాలేదు అంటుంది కారణం ఇది అని చెప్పితే అర్థం చేసుకుంటాను గా అంత మూర్ఖంగా ఎందుకు ఉంటాను అని అంటాడు అంజలి కు తనకి తను సర్దిచెప్పుకుంటున్నట్టు అనిపిస్తుంది.ఈ మధ్య మాకు లెసన్ చెప్పారు నాన్న సింపుల్ గా అంటే ఇయర్ లో 11 లేదా 13 సార్లు పీరియడ్స్ వస్తాయి అంటే మంత్లీ 4 డేస్ పెయిన్ ఉంటుంది ఆలా ఇయర్ లో 50 డేస్ ఆ నొప్పి తో బాధ పడాలి టీవీ లో ఎతీ అన్నట్టు 35 టూ 40 ఇయర్స్ అన్నారు గా ఎన్ని రోజులు ఉంటది అని? పెడుతూ అడుగుతుంది.అంజలి వాళ్ళ నాన్న చెప్పలేకపోతాడు పద్దేడు నాన్న చెప్పుకోవటానికి చిన్న విషయం కావచ్చు పరిశీలిస్తే తెలుసుకునే విషయాలు చాలా ఉన్నాయి ఇందులో నాన్న. ఎవరిని ఇప్పుడు ఈ విషయం బలహీనంగా చెయ్యదు కొద్దీ సేపటి ముందు నీ ఆలోచన కు ఎప్పటికి తెలుసుకున్న దానికి ఎంత మార్పు ఈ విషయం కాదు ఏది అయినా తెలిసినప్పుడు దాని గురించి మరోలా ఆలోచిస్తాం అంతే తేడా చాలా చూడవచ్చు ఈ రోజులు మరోసారి మీరు చెయ్యరు తమ్ముడు కి చెప్పుతారు చూసారా అంటా నవ్వుతుంది.ఒక చిన్న విషయం నీ బూతదం ల చూసే మనుషుల చుట్టూ ఉన్నాము అర్థం చేసుకునే జ్ఞానం ఉన్న వ్యర్థం అన్నట్టు ఉండి పరిస్థితి. కొన్ని చెప్పే వరకు ఉండిపోవడం కంటే తెలుసుకునే ప్రయత్నం కానీ అడిగే ప్రయత్నం కానీ చేస్తే చాలా బాగుంటుంది.

ఆంధ్ర హర్షిత రెడ్డి
6303794126, ఆంధ్రప్రదేశ్

జననినాదం

ఆదివారం 24 మే 2026

# ధాన్యం రవాణాకు సరిపడా లారీలను కేటాయించాలి



**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 23:** జిల్లాలో కొనుగోలు చేసిన వరి ధాన్యం రవాణాకు సరిపడా లారీలను కేటాయించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి లారీల అసోసియేషన్ గుత్తేదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ధాన్యం తరలింపుకు సరిపడా లారీలను కేటాయించడం జరిగిందని, అవసరం మేరకు లారీల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్ రవీందర్ రావు లతో కలిసి సహకార సంఘాల కార్యదర్శులతో వరి ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతుల వద్ద నుండి నాణ్యమైన ఎఫ్ ఏ క్యూ వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, సాగు చేసే రైతుల వద్ద నుండి మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల కొరకు కనీస మౌలిక సదుపాయాలు త్రాగునీరు, నీడ కల్పించడంతో పాటు వేసవి దృష్ట్యా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి కేటాయించబడిన రైస్ మిల్లులకు తరలించి రైస్ మిల్లర్ల వద్ద నుంచి ట్రక్ చిట్ లు త్వరితగతిన పొందాలని, వెనువెంటనే ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో నగదు చెల్లింపులు జరిగేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 23:** కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు, నిల్వ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామును బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం దెబ్బతినకుండా కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో గోదాములకు వచ్చే ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలో గల సింగరేణి క్లబ్, బూదకలాన్ గ్రామంలో గల సింగరేణి క్లబ్ లను సందర్శించి ధాన్యం నిల్వకు గల అవకాశాలను పరిశీలించారు. సింగరేణి క్లబ్ లలో ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన అనుమతులు పొందాలని అధికారులకు సూచించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ ను కాసిపేట మండల తహసిల్దార్ సునీల్ దేశ్ పాండే తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల సమత రైస్ మిల్లును మండల తహసిల్దార్ సదానందం తో కలిసి పరిశీలించి ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యం దిగుమతి వేగంగా చేసుకోవాలని, అవసరమైన మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లులకు నిర్దేశించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సాగు, అక్రమ రవాణాను అధికారులు అడ్డుకోవాలి





**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 23:** జిల్లాలో గంజాయి సాగు, వినియోగం, అక్రమ రవాణాపై సంబంధిత శాఖల అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె. హరిత అన్నాడు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదా యంలోని సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ అడ్మిన్ చిత్తరంజన్, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి ఆమె పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను రవాణా శాఖ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాల న్నారు. కల్లు కాంపౌండ్లలో విక్రయించే తెల్ల కల్లు శాంపిళ్లను సేకరించి పరీక్షించాలని, అన్ని కల్లు కాంపౌండ్లలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఉ న్న పాన్ షాపులను నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. గంజాయి సాగు చేసే వారికి ప్రభుత్వ పథకాలను రద్దు చేయాలని తెలిపారు. అటవీ ప్రాం తంలో గంజాయి సాగు జరగకు లడా అటవీ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకో వాలన్నారు. మెడికల్ షాపులను తనిఖీ చేసి అధిక మోతాదులో మత్తు మందులు కొనుగోలు చేసే వారి వివరాలు సేకరించాలని డ్రగ్ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లలో అనుమానాస్పదంగా సంచరి శీచే వారి వివరాలు సేకరిం చాలని పోలీస్ శాఖకు సూచిం చారు. గం జాయి సేవించడం వల్ల ఆరోగ్యం చెడిపో యి కుటుంబాలు ఆర్థికంగా చితికిపో తున్నా యని, గంజాయి నివారణకు గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలుచేపట్టాలన్నారు. ఆటో డ్రైవర్లు, ఇతర వాహనాల డ్రైవర్లకు గంజాయి రవాణా చేయడం వల్ల ఎదురయ్యే చట్టపరమైన చిక్కులు, నష్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. గంజాయి సాగు, అక్రమ రవాణా నివారణకు ప్రతి శాఖ అధికారి సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ, అటవీ, రవాణా, వైద్య ఆరోగ్య శాఖ, డ్రగ్ కంట్రోల్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లాలో జాతీయ రహదారి విస్తరణకు రైతులు సహకరించాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



జగిత్యాల ,మే 23 : జగిత్యాల జిల్లాలో జాతీయ రహదారి ఎన్ఎచ్-63 విస్తరణకు రైతులు సహకరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరారు. జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి ఎన్ఎచ్-63 విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించిన ఆర్బిట్రేషన్ హియరింగ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్లాపూర్, మోహన్ రావుపేట, మేడిపల్లి గ్రామాలకు చెందిన మొత్తం 323 మంది అవార్డీల కేసులను విచారణకు తీసుకున్నారు. భూముల స్వాధీనంపై రైతులు వ్యక్తం చేసిన అభ్యంతరాలు, పరిహారం అంశాలు, ఇతర సమస్యలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. పలువురు పిటిషనర్ల తరపున న్యాయవాదులు హాజరై రైతుల అభిప్రాయాలను, సమస్యలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఎన్ఎచ్-63 నేషనల్ హైవే ప్రాజెక్టుకు సంబంధించి మంచిర్యాల పీడీ తరపున అడ్వకేట్ హాజరై సంబంధిత వివరాలను వెల్లడించారు. ఈ హియరింగ్‌లో కోరుట్ల ఆర్డీఓ ఎల్. జీవాకర్ రెడ్డి పాల్గొని భూ స్వాధీన ప్రక్రియ, పరిహారం చెల్లింపుల అంశాలపై వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ ఎల్. జీవాకర్ రెడ్డి, కలెక్టరేట్ జి సెక్షన్ సూపర్డెంట్ ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభను విజయవంతం చేయాలి

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ**



**జననినాదం,తిర్యాణి 23:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో సీఎం పర్యటన పురస్కరించుకొని కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రాంచందర్ పిలుపునిచ్చారు. శనివారం తిర్యాణి మండల కేంద్రంలోని రాంచందర్ సగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, అభిమానులు భారీగా సభకు తరలిరావాలని వారు కోరారు. గ్రామ స్థాయిలో సర్పంచులు, వార్డు సభ్యులు సమన్వయం చేసుకుని జనసమీకరణకు కృషి చేయాలని సూచించారు. ఆర్టీసీ బస్సులు ఉన్న గ్రామాల్లో వాటిని వినియోగించి, లేని గ్రామాలకు ప్రైవేట్ వాహనాలను ఏర్పాటు చేయాలనన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల్ల మంగ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుద్దే విజయ్, డైరెక్టర్ హేమలత, పలువురు సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పదేళ్లుగా అంబలి పంపిణీ.. తారిఖ్ సేవలకు ప్రశంసలు



ఆసిఫాబాద్ బస్టాండ్ ప్రాంతంలో అంబలి పంపిణీ చేస్తున్న తారిఖ్



రెబ్బెన బస్టాండ్ ప్రాంతంలో అంబలి పంపిన చేస్తున్న దేవర వినోద్

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 23:** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద యుబి వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కేంద్రాన్ని శనివారం ఆసిఫాబాద్ మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్ ప్రారంభించారు. తీవ్ర ఎండల నేపథ్యంలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..యుబివై ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉబెద్ బిన్ యహియా (తారిఖ్) గత పదేళ్లుగా స్వంత ఖర్చులతో నిరంతరంగా అంబలి పంపిణీ నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజా సేవలో ఆయన ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. కార్యక్రమంలో అంకుసాపూర్ సర్పంచ్ టెకం గంగా రామ్, దుర్గం సంతోష్, యుబివై ఫౌండేషన్ సభ్యులు ఇస్మాయిల్ సహాబ్, ఓమర్ అఫారి, సాయిద్ యాఫై తదితరులు పాల్గొన్నారు. 36 రోజులుగా అంబలి పంపిణీ **రెబ్బెన (ఆసిఫాబాద్ )** మండే ఎండల్లో దాహార్తిని తీర్చేందుకు రెబ్బెన మండల కేంద్రంలోని బస్‌స్టాప్ వద్ద, ఇందిరానగర్ గ్రామంలో దేవార వినోద్ స్వామి కుటుంబ సభ్యులు గత 36 రోజులుగా అంబలి పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ప్రతి రోజు స్వయంగా అంబలి తయారు చేసి ప్రయాణికులు, కూలీలు, గ్రామస్తులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అందిస్తున్నారు. వేసవి తీవ్రతలో ఈ సేవ ఎంతో ఉపశమనంగా మారిందని స్థానికులు అభినందిస్తున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజాసేవగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవార వినోద్ స్వామి తెలిపారు. వేసవి ముగిసే వరకు అంబలి పంపిణీ కొనసాగుతుందని చెప్పారు.

## ఉద్యోగ మేళాల ద్వారా ఉపాధి పొందాలి: కలెక్టర్ కె.హరిత



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 23:** జిల్లాలోని నిరుద్యోగ యువత ఉద్యోగ మేళాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్‌లో యువజన వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్పొరేట్ కంపెనీలు ఆకర్షణీయ వేతనాలు ఇస్తున్నాయని, మే 5న ఆదిలాబాద్‌లో జరిగిన జాబ్ మేళాలో జిల్లా నుంచి 11 మంది ఎంపికయ్యారని తెలిపారు. మే 18 నుంచి 23 వరకు యువజన వారోత్సవాలు, మే 21న క్రీడా దినోత్సవం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన 11 మందికి నియామక పత్రాలు, క్రీడా విజేతలకు షీల్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి అష్ఫక్ అహ్మద్, డీఐసీ మేనేజర్ అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని మృతదేహానికి పంచాయతి అంత్యక్రియలు



**జననినాదం,తాండూర్ 23:** కొత్తపల్లి గ్రామ శివారులో లభ్యమైన గుర్తుతెలియని పురుష మృతదేహానికి పంచాయతీ ఆధ్వర్యంలో గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసు శాఖ విచారణ, పంచనామా, పోస్టుమార్టం అనంతరం గ్రామపంచాయతీ సహకారం కోరగా, అధికారులు వెంటనే స్పందించి సిబ్బంది--కార్మికులను ఏర్పాటు చేశారు. మానవత్వాన్ని ప్రధానంగా తీసుకుని పంచాయతీ ఖర్చులతో కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత విద్యుత్: టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్

**టీజీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 23:** సీఎం సందర్శించే కొత్తగూడ గ్రామాన్ని టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ వి.మోహన్ రావు శుక్రవారం సందర్శించారు. డీఏ జేజీయూఏ పథకం ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత విద్యుత్ మీటర్ కనెక్షన్లు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సీఈ సురేందర్, ఎస్ఈ ఉత్తమ్ జాడె, డీఈఈ సుధాకర్ పాల్గొన్నారు.

# నమ్మకమే మనిషికి అసలైన ఊపిరి

మనిషి జీవితం నమ్మకం
పునాదుల మీద సాగుతుంది
వ్యక్తుల మధ్య ఉత్పత్తి దారుల
మధ్య ఉన్న నమ్మకమే వ్యాపార
అభివృద్ధికి ఊతంగా నిలుస్తుంది
నమ్మకం వమ్మైతే జీవితం
సమస్యల సుడి గుండమై
అర్థాంతంగానే ముగిసిపోతుంది
దంపతుల మధ్య నమ్మకమే
సంసార రథాన్ని నడిపిస్తుంది
వ్యక్తుల మధ్య కోరికల
ఏకీకరణ నమ్మకానికి
దారి చూపుతుంది
ఇంటికి పునాది ఎంత ముఖ్యమో
బంధానికి నమ్మకం అంతే ముఖ్యం
గుండెల్లో నిజాయితీ లేకపోతే
మనుషుల మధ్య మమకారం
మిగలదు ఆర్థత అంతరిస్తుంది
నమ్మకం కోల్పోయిన మనిషి
జీవితం అనుమానపు ముళ్ళ
బాటలో సాగే పయనం లాంటిది
నరకానికి ప్రతి రూపమైవేధిస్తుంది
నమ్మకమే మనిషికి
నిజమైన ఊపిరి
నాణ్యతతో చేసే పనులతోనే
నిజమైన వెలుగు వస్తుంది
నమ్మకం నాణ్యత లేని
జీవితం వృదా భరితం
ఆందోళనలకు నిలయం
మాట ఇస్తే తప్పని వ్యక్తిత్వం
నమ్మకానికి నిలువెత్తు రూపం
మాటల్లో చూపే మోసాలు కాదు
చేతుల్లో చూపే నమ్మకమే
నిన్ను సమాజంలో స్ఫూర్తిగా
నిలుపుతుంది
ఊపిరి లేనిదే మనిషి బతుకదు
ఉనికి లేనిదే గుర్తింపు రాదు
నమ్మకం నాణ్యతతోడుంటే
నీ కీర్తి ఎప్పటికీ చెడిపోదు
నమ్మకం అనే వృక్షాన్ని పెంచుదాం
మోసం కుట్రలు లేని వికసిత
భారత్ లక్ష్య సాధనకు
అంకితమై భారత కీర్తి
ప్రతిష్ఠలు పెంచుదాం



నేదునూరి కనకయ్య అధ్యక్షులు
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
కాలమిస్ట్ రచయిత
కరీంనగర్9440245771

జననినాదం

ఆదివారం 24 మే 2026

# సంపాదకీయం

## మారుతోన్న బెంగాల్...

భారత సరిహద్దులో అత్యంత కీలకమైన చికెన్ నెక్ కేంద్రం చేతుల్లోకి వచ్చింది. పశ్చిమ బెంగాల్‌ను ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేసే కీలకమైన 'చికెన్ నెక్' (సిలిగురి కారిడార్) ప్రాంతంపై కేంద్ర ఏజెన్సీల నియంత్రణ పెరిగే ముఖ్యమైన అభివృద్ధి చోటు చేసుకుంది. ఈ ప్రాంతంలోని సుమారు 120 ఎకరాల భూమి, జాతీయ రహదారి మార్గాలను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీ ఎస్ ఎఫ్)కు అప్పగించాలని సువేందు అధికారి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో 22 కి.మీ. పొడవైన ఈ సంవేదనాత్మక ప్రాంతంపై కేంద్రం పట్టు మరింత బలపడనుంది. చికెన్ నెక్ అనేది భౌగోళికంగా చాలా సన్నటి, వ్యూహాత్మకంగా అత్యంత ముఖ్యమైన కారిడార్. ఇది పశ్చిమ బెంగాల్‌ను అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, త్రిపుర వంటి ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాంతం ఈశాన్య భారత అభివృద్ధికి 'జీవనాడి'లాంటిది. బంగ్లాదేశ్ సరిహద్దుతో పొరుగున ఉన్నందున, ఇక్కడ భద్రతా సవాళ్లు ఎక్కువ. సరిహద్దు అతిక్రమణలు, చొరబాట్లు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, ఇతర అనుచిత కార్యకలాపాలకు ఈ ప్రాంతం లక్ష్యంగా మారే అవకాశం ఉ ంది. తాజా నిర్ణయం ద్వారా భద్రతా దృక్పథం మార్చాలని అధికారులు భావిస్తున్నారు. స్థానిక అంతరాయాలు తగ్గి, భద్రతా బలగాలకు స్వేచ్ఛగా కదలికలు సాధ్యమవుతాయి. బంగ్లాదేశ్ నుంచి వచ్చే సంభావ్య బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చు. ఈ చర్య దేశ భద్రతా దృక్పథంలో భాగంగా చూడాలి. ఇటీవలి కాలంలో సరిహద్దు ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఇలాంటి నిర్ణయాలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారఅరాచకం నుంచి మొదలు పెడితే అన్యాయం వరకు.. అక్రమం నుంచి మొదలుపెడితే దుర్మార్గం వరకు.. దౌర్జన్యం నుంచి మొదలుపెడితే హింస వరకు.. ఇలా ఎన్ని పదాలుంటే అన్ని పదాలు.. వెస్ట్ బెంగాల్లో మమతా పరిపాలనకు సరిపోవు. గుండా రాజ్ దర్జాగా సాగింది. రక్తపాతం అడ్డు లేకుండా నడిచింది. 15 సంవత్సరాలు పాటు వెస్ట్ బెంగాల్ రావణకాష్టం లాగా రగిలిపోయింది. 15 సంవత్సరాలుగా అడ్డుకుంటూనే ఉంది.. జాతి ప్రయోజనాలు ఆమెకు అవసరం లేదు. దేశ ప్రయోజనాలు అవసరం లేదు. ఆమెకు కావాల్సింది ఓటు బ్యాంకు రాజకీయాలు. తన అధికారం కోసం.. ఆ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం ఏకంగా దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టింది. చివరికి 15 సంవత్సరాల పాటు దేశ భద్రతతో ఆడుకుంది. చివరికి పాపం పండి ఓడిపోయింది. 15 సంవత్సరాల పరిపాలన కాలంలో వెస్ట్ బెంగాల్లో మమత బెనర్జీ సృష్టించిన అరాచకాలు మామూలువి కావు. చివరికి తన అధికారాన్ని పదిలం చేసుకోవడానికి బంగ్లాదేశ్ మంచి వచ్చిన వారికి ఓటు హక్కు.. ఆధార్ కార్డు వంటి సదుపాయాలు కల్పించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఒక మతం వారికి విపరీతమైన ప్రయారిటీ ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో బెంగాల్ రాష్ట్రం పూర్తిగా అదుపు తప్పిపోయింది. కేంద్రం పాటు లేకుండా పోయింది. దేశ భద్రతపరంగా అత్యంత సున్నితమైన ఈ రాష్ట్రంలో అక్రమ చొర బాట్లు నిత్యం జరగడం మొదలుపెట్టాయి. చివరికి మమత ఆగడాలు తట్టుకోలేక అక్కడి ప్రజలు ఇటీవల ఎన్నికల్లో బిజెపికి అధికారాన్ని కట్టబెట్టారు. ఫలితంగా అక్కడ విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. బెంగాల్ రాష్ట్రంలో చికెన్ నెక్ రహదారి అత్యంత ముఖ్యమైనది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, చైనా వంటి దేశాలకు ఇది సరిహద్దుగా ఉంది. ఈ రహదారి పొడవు 122 కిలోమీటర్లు ఉంటుంది. 22 కిలోమీటర్ల వెడల్పు ఉంటుంది. దీని భద్రతను ఇకపై బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ చూసుకుంటుంది.. ఈ కారిడార్ చుట్టూ బిఎస్ఎఫ్ కంచె నిర్మిస్తుంది. దీనివల్ల సరిహద్దు దేశాల నుంచి చొరబాట్లు రాకుండా ఉంటాయి.. కేవలం చైనా, భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మాత్రమే కాకుండా.. మనదేశంలో ఉన్న ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ పెంచడంలో చికెన్ నెక్ రహదారి అత్యంత కీలకం.. ఈ రహదారికి సంబంధించిన 120 ఎకరాలను వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి సుబేందు అధికారి బిఎస్ఎఫ్ కు అప్పగించారు. 15 సంవత్సరాల పాటు ఇలా ఇవ్వకుండా మమతా బెనర్జీ కేంద్రాన్ని ఇబ్బంది పెట్టింది. సుబేందు మాత్రం కేవలం 15 నిమిషాల్లోనే దీనిని బిఎస్ఎఫ్ కు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కారిడార్ పరిధిలో ఉన్న ఏడు ప్రాంతాలలో రోడ్లను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అత్యంత ఆధునిక పద్ధతిలో నిర్మిస్తుంది. ఈ ప్రాంతంలో వర్షాలు పడటం వల్ల కొండ చరియలు విరిగిపడేవి. దీంతో ఈశాన్య రాష్ట్రాలకు రాకపోకలు అంతగా ఉండేవి కాదు. ఈ రహదారిని అప్పగించాలని కేంద్రం అనేక సందర్భాలలో విజ్ఞప్తి చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. మమత ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. చివరికి ప్రజలకు ఆగ్రహం కలిగి. మమత పరిపాలనకు ఎండ్ కార్డు పడింది. అయితే ఇక్కడే ఆమె అక్రమ పరిపాలనకు సంబంధించిన ఒక్కొక్క అంశాలు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత బెంగాల్ రాష్ట్రంలో టిఎంసి కార్యాలయాలు మూతపడ్డాయి. మొన్నటిదాకా ఒక వెలుగు వెలిగిన ఆ కార్యాలయాలు ఇప్పుడు అమావాస్య చీకటిని తలపిస్తున్నాయి. ఇటీవల కోల్కతా నగరంలోని బిధాన్ నగర్ పరిధిలోని డివిజన్ కార్యాలయాన్ని తెరిచారు. అందులో కుప్పలుగా ఆధార్ కార్డులు బయటపడ్డాయి. అవన్నీ కూడా పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సి ఉంది. వాటిని అందకుండా టీఎంసీ కార్యకర్తలు తమ వద్ద ఉంచుకున్నారు. ఆ ఆధార్ కార్డులు మొత్తం బిజెపి కార్యకర్తలవి. పశ్చిమ బెంగాల్లో ఎలక్షన్ కమిషన్ సర్ అనే విధానాన్ని అవలంబించింది. అందులో ఆధార్ కార్డును కూడా స్వీకరించింది. ఆధార్ కార్డును అందకుండా చేసి బిజెపి కార్యకర్తల ఓట్లను దూరం చేయాలని మమతా బెనర్జీ పార్టీ కార్యకర్తలు భావించారు. ఎన్నికల్లో బిజెపి అధికారం సాధించిన తర్వాత.. తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్పడిన అన్యాయం వెలుగులోకి వచ్చింది. అయితే ఇది కేవలం ఒక వార్డు పరిధిలోనే కాకుండా.. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితి ఉందని అక్కడి బిజెపి నాయకులు చెబుతున్నారు. ఆధార్ కార్డులను దగ్గర పెట్టుకొని బిజెపి కి ఓట్లు పడకుండా చేసేందుకు టీఎంసీ కార్యకర్తలు అనేక రకాలుగా అక్రమాలకు పాల్పడ్డారు. చివరికి పోస్టల్ శాఖను కూడా తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఆధార్ కార్డులను అందకుండా చేశారు.. ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ మమతా బెనర్జీ పార్టీ కార్యకర్తల దుర్మార్గాలు సాగలేదు. చివరికి ప్రజాస్వామ్యంలో అణిచివేతకు అవకాశం లేదని బెంగాల్ ప్రజలు తీర్పు చెప్పాచివరికి బెంగాల్ రాష్ట్రంలో ఇప్పుడు ప్రభుత్వం మారడంతో చికెన్ నెక్ రహదారి బిఎస్ఎఫ్ ఆధీనంలోకి వచ్చేసింది. తద్వారా ఇక్కడ కంచె నిర్మాణం వేగవంతం కానుంది. అంతేకాదు ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ మరింత పెరుగుతుంది.

# అనంతలో తమ్ముళ్ల మధ్య లుకలుకలు

అనంతపురం, : ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అంతర్గత రాజకీయాలు రోజురోజుకు చర్చనీయాంశంగా మారుతున్నాయి. పార్టీ అధిష్టానం నాయకులంతా కలిసి పనిచేయాలని సూచిస్తున్నప్పటికీ, స్థానిక స్థాయిలో మాత్రం వర్గపోరు తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. ముఖ్యంగా నామినేటెడ్ పదవుల నియామకాల తర్వాత కొన్ని నియోజకవర్గాల్లో నేతల మధ్య విభేదాలు మరింత స్పష్టంగా బయటపడుతున్నాయని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఈ విభేదాలు ఇప్పుడు బహిరంగ చర్చకు దారితీశాయి. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్‌పర్సన్‌గా పల్లవి బాధ్యతలు చేపట్టిన తర్వాత స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలు కనిపిస్తున్నాయి. మొదట్లో ఆమె సిట్టింగ్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు సన్నిహితంగా వ్యవహరించారని, ఆ కారణంగానే ఆమెకు పదవి లభించిందనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వినిపించింది. అయితే తరువాత పరిస్థితులు మారిపోయాయి. కొన్ని వ్యవహారాల్లో ఎమ్మెల్యేకు, చైర్‌పర్సన్‌కు మధ్య అభిప్రాయ భేదాలు వచ్చినట్టు ప్రచారం సాగుతోంది. ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తో పల్లవి దగ్గరయ్యారనే చర్చ రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది. దీంతో స్థానికంగా రెండు వర్గాల మధ్య పోటీ వాతావరణం మరింత పెరిగిందని అంటున్నారు. ఈ పరిణామాలను గమనించిన ఎమ్మెల్యే వర్గం మార్కెట్ యార్డ్ కమిటీలోని ఇతర సభ్యులను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. కమిటీ కార్యకలాపాలు కూడా రెండు వర్గాల ప్రభావంతో సాగుతున్నాయని చెబుతున్నారు. సభ్యులు, చైర్‌పర్సన్ మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమావేశాలు, కార్యక్రమాలు కూడా సక్రమంగా జరగడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికే ఇష్టపడని పరిస్థితి ఏర్పడిందని స్థానిక నేతలు అంటున్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి వచ్చే ఎన్నికల్లో తిరిగి పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. అధికారికంగా ఆయన ఎలాంటి ప్రకటన చేయకపోయినా, తన అనుచరులతో సమావేశాలు నిర్వహించడం, స్థానికంగా అసంతృప్తిగా ఉన్న నేతలను దగ్గర చేసుకోవడం వంటి పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన ఆయనకు అవకాశం రాకపోవడం, తర్వాత నామినేటెడ్ పదవి కూడా దక్కకపోవడం ఆయన వర్గంలో అసంతృప్తిని పెంచిందని భావిస్తున్నారు. ఈ పరిస్థితులు ఎమ్మెల్యే వర్గానికి అసహనాన్ని కలిగిస్తున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇరువర్గాల మధ్య విభేదాలు రోజు రోజుకూ తీవ్ర రూపం దాలుస్తుండటంతో పార్టీ కార్యకర్తలు కూడా అయోమయంలో పడుతున్నారని అంటున్నారు. సీనియర్ నేతలు ఇప్పటివరకు జోక్యం చేసుకోకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ అంతర్గత విభేదాలు భవిష్యత్తులో పార్టీపై ప్రభావం చూపే అవకాశముందని స్థానికంగా చర్చ జరుగుతోంది. పార్టీ అధిష్టానం సమయానికి స్పందించి నాయకుల మధ్య సమన్వయం తీసుకురాకపోతే ఎన్నికల సమయానికి సమస్య మరింత పెద్దదయ్యే అవకాశముందని పరిశీలకులు భావిస్తున్నారు

# చెట్టును ఢీకొట్టిన ఆటో.. ఇద్దరి పరిస్థితి విషమం



బూర్గంపాడు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న ఓ ప్యాసింజర్ ఆటో అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులతో పాటు ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.? స్థానికులు పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మణుగూరు ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన కొందరు వ్యక్తులు అనారోగ్య కారణాలతో భద్రాచలంలోని కిమ్స్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం ఆటోలో బయలుదేరారు. వీరి ఆటో బూర్గంపాడు మండలం, సారపాక – కొయ్యగూడెం పంచాయతీ పరిధిలోని ఐటిసి లేబర్ కాలనీ వద్దకు చేరుకోగానే, కొయ్యగూడెం శివారులో ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును అత్యంత వేగంగా, బలంగా ఢీకొట్టింది. ?ర?ఢీకొట్టిన వేగానికి ఆటో ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఒక మహిళ,ఇద్దరు పురుషులు తీవ్రమైన తల గాయాలు, రక్తస్రావంతో ఆటోలోనే స్పృహతప్పి పడిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక ప్రజలు, వాహనదారులు మానవత్వంతో స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆటోలో ఇరుక్కుపోయిన క్షతగాత్రులను ఎంతో శ్రమించి బయటకు తీశారు. తక్షణమే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ప్రమాద స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది స్థానికుల సహాయంతో గాయపడిన వారిని అత్యవసర చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి తలలకు బలమైన గాయాలు కావడంతో వారి పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉందని వైద్య వర్గాల ద్వారా తెలుస్తోంది. ??ప్రమాదంపై సమాచారం అందుకున్న బూర్గంపాడు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. రహదారిపై ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, ప్రమాదానికి గురైన ఆటోను పక్కకు తొలగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. ఆసుపత్రికి తరలించిన బాధితుల పూర్తి వివరాలు ఇంకా తెలియ రావాల్సి ఉంది.

# మాసాబ్ ట్యాంక్‌లో దారుణ ఘటన

**న్యాయవాదిని కారుతో ఢీకొటంటి చంపిన దుండుగుల**
**కారు నంబర్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు**

హైదరాబాద్,మే23 : హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ ప్రాంతంలో న్యాయవాది ఖాజా మొహియుద్దీన్‌పై ప్రత్యర్థులు దాడికి తెగబడ్డారు. శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వచ్చిన న్యాయవాదిని దుండగులు కారుతో బలంగా ఢీకొట్టారు. పక్కా ప్లాన్‌తో న్యాయవాది కోసం వేచి చూస్తున్న దుండగులు.. ఖాజా మొహియుద్దీన్ బయటకు వచ్చిన వెంటనే అత్యంత వేగంగా వచ్చి ఢీకొట్టి పరారయ్యారు. కారు ఢీకొట్టిన వెంటనే న్యాయవాది గాల్లోకి ఎగిరి కిందపడ్డారు. దీంతో ఆయనకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే గమనించిన కుటుం బసభ్యులు.. మొహియుద్దీన్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే ఆయన అప్పటికే మృతి చెందారు. న్యాయవాదిపై హత్యాయ త్నం దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. న్యాయవాదిపై దాడి సమాచారం తెలుసుకున్న తోటి న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాజా మొహియుద్దీన్‌ను కారుతో ఢీకొట్టిన దుండగుల ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇది న్యాయవ్యవ స్థపైనే దాడి అని వారు అభివర్ణించారు. ఈ ఘటనపై నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. న్యాయవాదిపై దాడికి గల కారణాలు, ఆయనపై ఎవరు దాడి చేశారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కారు నంబర్ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఇకపోతే మాసబ్‌ట్యాంక్ వద్ద కారు ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ కన్నుమూశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ న్యాయవాది తుదిశ్వాస విడిచారు. న్యాయవాది తన కారు వద్దకు వచ్చి వెనక సీట్లో బ్యాగు పెట్టి.. డ్రైవింగ్ సీట్‌లో కూర్చోబోతున్న సమయంలో ఒక్కసారిగా దుండగులు కారుతో అతివేగంగా దూసుకొచ్చి బలంగా ఢీకొట్టారు. క్షణాల్లోనే ఈ ఘటన చోటు చేసుకుంది. న్యాయవాదికి తీవ్రమైన గాయాలవడంతో వెంటనే కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే న్యాయవాది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. చివరకు చికిత్స పొందుతూ మొయునుద్దీన్ ప్రాణాలు కోల్పోయారు. సీసీటీవీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు.. కారు నంబర్ ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

# పవన్‌తో పోలవరం ఎమ్మెల్యే భేటీ

**నియోజకవర్గ అభివృద్ధి తదితరాలపై చర్చ**
**అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలని సూచన**



అమరావతి,మే23:ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. పోలవరం ఎమ్మెల్యేగా ఆయన పని తీరుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. పోలవరం నియోజకవర్గం పరిధికి సంబంధించి పార్టీ దృష్టికి వచ్చిన విషయాలు, ఆరోపణలపై ఎమ్మెల్యేను పవన్ వివరణ అడిగినట్లు తెలుస్తోంది. తన వ్యక్తిగత విషయాలను కుటుంబ సభ్యులతో కలిసి కూర్చొని చక్కదిద్దుకొనేందుకు కొంత గడువు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా.. నాలుగు వారాల్లోగా చక్కదిద్దుకోవాలని పవన్ సూచించినట్లు సమాచారం. పోలవరం నియోజకవర్గంలో పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు రూ.147 కోట్లు కేటాయించారు. ఆ పనుల పురోగతిపైనా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. పనుల సకాలంలో వేగంగా పూర్తి చేయకపోవడంపై పవన్ ప్రశ్నించారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేస్తానని, వ్యక్తిగత వ్యవహారాలు చక్కదిద్దుకోవాలని సూచించినట్లు సమాచారం.

# పాల్వంచ పట్టణంలో వీఓఏల నిరవధిక సమ్మె



పాల్వంచ: తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐకేపీ వీఓఏల జేఏసీ ఆధ్వర్యంలో వీఓఏలు నిరవధిక సమ్మెకు దిగారు. శనివారం పట్టణంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వీఓఏలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "గ్రామాల్లో పని అంతా మాతోనే చేయించుకుంటారు.. కానీ మా బతుకుల గురించి మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు" అంటూ వీఓఏలు మండిపడ్డారు. మహిళా సంఘాల బలోపేతం నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వరకు ప్రతి పనిలో ముందుండే తమకు కనీస గౌరవం కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నప్పటికీ కనీస వేతనం కూడా అందక కుటుంబాలను పోషించలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. వెంటనే వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అనురాధ, కార్యదర్శి రమేష్, జ్యోతి, సుమలత, సుజాత, మీనా, కల్పన, మౌనిక కుమారి, తార, అనూష, శైలజ, రమణ, కృష్ణవేణి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాలు.. కన్నతల్లి అంత్యక్రియలకు చిన్న కుమారుడు దూరం




చిన్నశంకరంపేట: కన్న తల్లి మృతి చెందితే అంత్యక్రియలు చేయవలసిన ముగ్గురు కుమారులు మృతదేహం వద్ద భూమి తగాదాలతో చేయలేని దుస్థితి నెలకొంది. చిన్న శంకరంపేట మండల పరిధిలోని బాగిర్తిపల్లి గ్రామానికి చెందిన రెడ్డి చంద్రమ్మకు ముగ్గురు కుమారులు. ఇద్దరు కుమారులు సొంత గ్రామంలో ఉ ండగా, చిన్న కుమారుడు రెడ్డి గోపాల్ చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని గాంధీనగర్లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. శుక్రవారం అనారోగ్యంతో తల్లి మృతి చెందగా, పెద్ద కుమారుడు నాగరాజు సమాచారం తెలుసుకుని అన్నదమ్ముల మధ్య భూమి వాదాలు పంపకాల పంచాయితీ రెండు సంవత్సరాల నుంచి నెలకొంది. దీంతో నాగరాజుకు చెందిన కుటుంబ సభ్యులు ఆస్తుల పంపకాలు జరిగిన తర్వాత అంత్యక్రియలు చేయాలని లేదా బాండ్ పేపర్ రాసి ఇచ్చి మధ్యవర్తి చూపిస్తేనే అంత్యక్రియలు చేద్దామని మొండికేసుకున్నారు. చిన్న కుమారుడు తల్లి అంత్యక్రియల కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోగా, అన్న నాగరాజు గ్రామంలో అంత్యక్రియల కోసం ఏర్పాటు చేసుకొని కుటుంబీకులు గ్రామస్తులతో కలిసి వచ్చి బలవంతంగా తల్లి మృతదేహాన్ని చిన్నశంకరంపేట నుంచి ఆటోలో తీసుకెళ్లారు. ఈ పంచాయితీ పోలీసుల వద్దకు వెళ్ళగా అంత్యక్రియలు బాగిర్తిపల్లిలో నిర్వహిస్తామని తేల్చి చెప్పడంతో చిన్న కుమారుడు భయం గుప్పిట్లో ఉండి కన్నతల్లి ఆఖరి చూపుకు దూరమయ్యారు. కాగా కనిపెంచిన తల్లి శవాన్ని అన్న తీసుకు వెళ్ళగా చిన్నశంకరంపేటలో చిన్న కుమారుడు గోపాల్ స్మశాన వాటికలో బొంద తవ్వి ఆచార ప్రకారం గోపాల్ ఒక కోడిని తెచ్చి పూలు ఇతర సామాగ్రి ఆ గుంతలో వేసి పూడ్చిపెట్టాడు. కన్నతల్లి మృతదేహానికి అగ్గిపెట్టక నిస్సహాయ స్థితిలో ఉ ండిపోయారు. ఈ విషయం మండలం లో విచిత్రంగా సంప్రదాయాలకు విరుద్ధంగా ఉందని పలువురు పేర్కొన్నారు.

# అనుమానస్పద స్థితిలో మహిళ మృతి

మక్తల్: మాగనూరు మండలం ఉజ్జల్లి గ్రామంలో సరిత(22) అనే మహిళ అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. అపస్మారక స్థితిలో ఉన్న సరితను మక్తల్ ఆస్పత్రికి తీసుకుని వెళ్లగా డాక్టర్లు పరీక్షించి చనిపోయిందని చెప్పారు. వివరాల్లోకి వెళితే.. కర్నాటక యాదగిరి జిల్లా గుర్మీత్కల్ తాలూకా సైదాపూర్ మండలంలోని గ్రామానికి చెందిన బసవ లింగమ్మ హనుమంతు రెండవ కూతురిని మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలంలోని ఉజ్జల్లి గ్రామానికి చెందిన కావలి అనిల్‌తో 15 నెలల క్రితం పెళ్ళి జరిగింది. కట్నం కింద నగదు, నాలుగు తులాల బంగారం, మోటార్ బైక్ ఇచ్చామని మృతురాలి తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇచ్చిన కట్నం చాలదని తమ కూతుర్ని వేధించి కొట్టి పుట్టింటికి పంపించేవాడని, సర్ది చెప్పి కాపురానికి పంపేవారమని వారు తెలిపారు. ఈ క్రమంలోనే శు క్రవారం సాయంత్రం మీ కూతురు గడ్డి మందు తాగిందని చెప్పారని తీరా వచ్చి చూస్తే ఆసుపత్రిలో శవమై ఉందని కన్నీరుమున్నీరుగా విలపించారు. కట్నం కోసమే తన కూతుర్ని అల్లుడు కొట్టి చంపాడని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయంపై.. పొలంలో కలుపు తీద్దామని వెళ్ళామని సాయంత్రం గ్రామం వెలుపల అపస్మారక స్థితిలో ఉన్న విషయాన్ని బహిర్భూమికి వెళ్లిన మహిళ చెప్పగా చికిత్స కోసం మక్తల్ హాస్పిటల్‌కి తీసుకొచ్చామని మృతురాలి భర్త కుటుంబ సభ్యులు అంటున్నారు. అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మణుగూరు-రామగుండం రైల్వే లైన్



కరీంనగర్, : రామగుండంలో రైలు ఎక్కి మేడారంలో మొక్కులు చెల్లించుకొని, ఆ తర్వాత భద్రాచలంలో రైలు దిగి రాముణ్ని దర్శించుకుంటే..? భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) స్టేషన్లో రైలు ఎక్కి విశాఖపట్నంలో దిగి బీచ్‌లో ఎంజాయ్ చేసి.. మళ్లీ భద్రాచలం రోడ్ మీదుగానే రామగుండం వెళ్లిపోతే..? ఊహ భలే ఉంది కదా. కొత్తగా ఏర్పాటు కానున్న రామగుండం-మణుగూరు రైల్వే లైన్‌తోపాటు.. ఇప్పటికే రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన భద్రాచలం రోడ్-కొవ్వూరు రైల్వే లైన్ ఏర్పాటయితే ఈ కల త్వరలోనే సాకారం కానుంది.తెలంగాణలో మరో కొత్త రైల్వే మార్గం అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, పారిశ్రామిక కేంద్రాలను కలుపుతూ కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. మణుగూరు-రామగుండం కొత్త రైలు మార్గాన్ని ఐదేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ.5818.45 కోట్లు ఖర్చయ్యే ఈ ప్రాజెక్టును పబ్లిక్-ప్రయివేట్ భాగస్వామ్యంలో పూర్తి చేయనున్నారు. 207.8 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. మణుగూరు-రామగుండం మధ్య 90 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ప్రస్తుతం మణుగూరు నుంచి రామగుండం వెళ్లడానికి భద్రాచలం రోడ్, కాజీపేట మీదుగా చుట్టూ తిరుగుతూ ప్రయాణించాల్సి వస్తోంది.కొత్త రైల్వే అందుబాటులోకి వస్తే భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. గిరిజనుల అతిపెద్ద జాతర జరిగే మేడారం ప్రాంతానికి రైలులో వెళ్లొచ్చు. మంథని, భూపాలపల్లి, మేడారం, తాడ్వాయి, గోపాలరావుపేట మీదుగా ఈ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ రైలు మార్గం న్యూఢిల్లీ-చెన్నై మార్గంలోని విజయవాడ-నాగ్‌పూర్ సెక్షన్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది.ప్రజా రవాణాతోపాటు బొగ్గు, ఎరువులు, ఆహార ధాన్యాలు, ఖనిజాల ఎగుమతులకు ఈ రైల్వే మార్గం కీలకం కానుంది. పెద్దపల్లి, ములుగు జిల్లా ప్రజలు మేడారం, భద్రాచలం లాంటి ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాలకు తక్కువ ఖర్చుతో, సౌకర్యవంతంగా వెళ్లడానికి వీలవుతుంది.ఏడాదిలోగా భూసేకరణ చేపట్టాలని.. మరో నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. భూసేకరణ, అనుమతులు, డీపీఆర్ రూపకల్పన లాంటి పనులను రైల్వే శాఖ చూసుకుంటుంది. రైలు మార్గం నిర్మాణం, నిధుల సమీకరణతోపాటు 45 ఏళ్లపాటు ఈ రైలు మార్గ నిర్వహణ బాధ్యతను ప్రయివేట్ సంస్థకు అప్పగిస్తారు. రైల్వే శాఖ పీపీపీ మోడల్‌కు సంబంధించి ప్రతిపాదనలను రూపొందించిన తర్వాత టెండర్లను ప్రారంభిస్తారు. ఈ కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. భద్రాచలం నుంచి రామగుండం చేరుకోవడం సులభం అవుతుంది. ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి భద్రాచలం-పాండురంగాపురం వరకు 186 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్‌కు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ లైన్‌కు సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వే పూర్తయ్యింది. అలాగే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), డోర్నకల్ స్టేషన్ల మధ్య డబుల్ లైన్ పనులు జరుగుతున్నాయి. దీంతోపాటు భద్రాచలం రోడ్ నుంచి ఆంధ్రాలోని కొవ్వూరు వరకు రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే తెలంగాణలోని సత్తుపల్లి వరకు 56 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ ఏర్పాటు చేశారు. ఈ మార్గాన్ని బొగ్గు రవాణా కోసం ఉపయోగిస్తున్నారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు రైల్వే లైన్ కోసం డీపీఆర్ సిద్ధమైంది. భద్రాచలం రోడ్-కొవ్వూరు లైన్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్, విశాఖపట్నం నగరాల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరో 5-10 ఏళ్లలో ఈ మూడు రైల్వే మార్గాలు పూర్తయితే.. భద్రాచలం రోడ్ మీదుగా విశాఖ నుంచి రామగుండం, హైదరాబాద్ లాంటి నగరాలకు రైళ్లను నడపొచ్చు. గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాలకు.. ఉత్తర తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాలకు, ఒడిశాలోని గిరిజన ప్రాంతాలకు భద్రాద్రి జిల్లాలోని రైల్వే స్టేషన్లు జంక్షన్‌లా మారతాయి.రామగుండం రైల్వే స్టేషన్‌కు ఉత్తర భారతదేశంలోని న్యూఢిల్లీ, ఆగ్రా, లక్నో, వారణాసి, గ్వాలియర్, నాగ్‌పూర్, ముంబై లాంటి కీలక నగరాలతోపాటు.. సౌతిండియాలోని చెన్నై, బెంగళూరు, తిరువనంతపురం లాంటి కీలక నగరాలతో రైల్వే పరంగా అనుసంధానం ఉంది. ఈ కొత్త రైల్వే మార్గం అందుబాటులోకి వస్తే రామగుండం నుంచి విశాఖపట్నం, రాజమండ్రి లాంటి నగరాలకు దూరం తగ్గడంతోపాటు కనెక్టివిటీ మెరుగవుతుంది.

## ధాన్యం కొనుగోళ్లలో పూర్తి నిర్లక్ష్యం

### రైతుల అగచాట్లు పట్టని ప్రభుత్వం: వేముల



నిజామాబాద్,మే23: పంట కొనుగోలులో దారుణంగా విఫలమైన ప్రభుత్వం అన్నదాతల ఆత్మహత్యలపై తప్పుడు లెక్కలు చెప్తున్నదని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి మండిపడ్డారు. ధాన్యం ఎక్కడా సక్రమంగా కొనగడం లేదన్నారు. నిజామాబాద్‌కు వస్తే రైతులు పడుతున్న అగచాట్లను చూపిస్తానని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో చనిపోయిన రైతులు పది మందిపైనే ఉన్నారని, కానీ ఒక్కరూ చనిపోలేదని మంత్రి అనడం సిగ్గుచేటని నిప్పులు చెరిగారు. 'పంటలు కొనక పోవడంతో గగ్గోలు పెడుతూ రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు కూడా రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతులు ప్రాణాలు కోల్పోయినా నిస్సిగ్గుగా అబద్దాలు చెప్తున్నారని విరుచుకుపడ్డారు. అవసరమైతే ప్రభుత్వానికి రైతుల మరణాల వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించా రు. మండుటెండల్లో రైతులు పంటలు అమ్ముకొనేందుకు పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాల్లోవివరాలు సేకరించాకనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని స్పష్టంచేశారు. పంట కొనుగోలు సంక్షోభం, అన్నదాతలు ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులను తెలుసుకుని మాట్లాడాలన్నారు. పంట కొనుగోలు సంక్షోభంపై చర్చించాలని, చర్యలకు ఆదేశించాలని అన్నారు.

## ట్విషా శర్మ మృతిలో వీడని మిస్టరీ

### ఆత్మహత్యకు ముందు సెలూన్‌ను సందర్శించినట్లు గుర్తింపు



ముంబై,మే23 : దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన మాజీ మిస్ పుణె, ఎంబీఏ గ్రాడ్యుయేట్ ట్విషా శర్మ మృతి కేసుకు సంబంధించి పలు కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆమె ఇంట్లో ఉరివేసుకుని కనిపించడానికి కొన్ని గంటల ముందే ఓ సెలూన్ షాప్‌ను సందర్శించింది. సంబంధిత సీసీటీవీ ఫుటేజీ బయటకు వచ్చింది. సుమారు 3 గంటలసేపు సెలూన్‌లో ఉన్న ట్విషా.. హెడ్ మసాజ్, పెడిక్యూర్ చేయించుకున్నట్టు కనిపిస్తోంది. ట్విషా.. మే 12న మధ్యాహ్నం 3:12 గంటల ప్రాంతంలో సెలూన్‌లోకి వెళ్లి, సాయంత్రం 6:15 గంటలకు బయటకు వెళ్లారని సెలూన్ షాప్ యజమాని కిరణ్ పారిహర్ తెలిపారు. ఆ తర్వాతి రోజు ట్విషా అత్త గిరిబాలా సింగ్ ఆమె వివరాలపై పదే పదే ఆరా తీశారన్నారు. 'ట్విషా శర్మ.. మా సెలూన్‌కు తరచుగా వస్తుంటారు. గతంలోనూ ఆమె నాలుగైదుసార్లు వచ్చారు. అయితే.. ఈసారి సుమారు 9 నెలల విరామం తర్వాత వచ్చారు. మరుసటి రోజు ఉదయం గిరిబాల సింగ్.. ట్విషా సెలూన్‌కు వచ్చినప్పటి సీసీటీవీ ఫుటేజీ కావాలని ఫోన్ చేశారు' అని కిరణ్ చెప్పారు. తన కోడలు ట్విషా.. సెలూన్‌కు ఎప్పుడు వచ్చిందో, ఏ సమయంలో తిరిగి వెళ్లిందో స్పష్టంగా తెలపాలని గిరిబాలా సింగ్ కోరినట్టు షాప్ యాజమాని చెప్పారు. అలాగే ఆమె ఏ రకంగా డబ్బు చెల్లించారో.. ఆమె సెలూన్ సందర్శనకు సంబంధించి ఏదైనా ప్రూఫ్ లేదా రికార్డ్స్ కావాలని ఆమె పదే పదే అడిగారన్నారు. అయితే.. ట్విషా ఆ సమయంలో తనకు ఎలాంటి నగదు చెల్లించలేదని, గతంలోనే ప్రీపెయిడ్ ప్యాకేజీ తీసుకున్నారని పారిహర్ చెప్పారు. ఆ తర్వాత గిరిబాలా నుంచి మరోసారి ఫోన్ వచ్చిందని.. ట్విషా యోగక్షేమాల గురించి అడగ్గా.. ఆమె చనిపోయారని సమాధానమిచ్చినట్టు యజమాని చెప్పుకొచ్చారు. కాసేపటికే లాయర్ వస్త్రధారణతో కూడిన ఐదారుగురు వ్యక్తులు తన షాప్ వద్దకు వచ్చి.. తాము అడ్వకేట్లమని పరిచయం చేసుకుని సీసీటీవీ ఫుటేజీ తీసుకెళ్లారని పేర్కొన్నారు. అయితే.. తాము న్యాయవాదులమని చెప్పుకున్న ఆ బృందంలోని సభ్యుల గుర్తింపులు తెలియరాలేదు. దీంతో ట్విషా శర్మ మృతికేసు ఇంకా మిస్టరీగానే ఉంది. పోస్ట్‌మార్టం నివేదిక, ఇప్పటివరకు జరిగిన దర్యాప్తు ప్రకారం.. ట్విషాది ఆత్మహత్యేనని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో ఆమె కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు ట్విషా మృతదేహానికి రెండోసారి పోస్ట్‌మార్టం నిర్వహించేందుకు మధ్యప్రదేశ్ హైకోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే.. పది రోజులుగా పరారీలో ఉన్న భర్త సమర్థ్ సింగ్‌ను ఎట్టకేలకు పోలీసులు మే 22న అరెస్ట్ చేశారు. అతణ్ని కోర్టులో హాజరుపరచనున్నారు.

## కోట్ల విలువైన భూమిని ప్రభుత్వ ఆసుపత్రికి గిఫ్ట్ డీడ్..



సదాశివపేట: కోట్ల విలువైన ఆస్తి... రూపాయి ఆశించకుండా సమాజం కోసం ఇచ్చేయాలంటే ఎంతటి ఉదార స్వభావం ఉండాలి? తరాలు మారినా, తాము నమ్మిన సేవ నిరంతరం కొనసాగాలని ఆశించే గొప్ప మనసు అది. అలాంటి ఒక అరుదైన, ఆదర్శవంతమైన సంఘటన మన సంగారెడ్డి జిల్లాలో వెలుగుచూసింది. సంగారెడ్డి జిల్లా సదాశివాపేట మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పట్లోళ్ల అమరేందర్ రెడ్డి కుటుంబం సమాజ సేవలో తమదైన ముద్ర వేసుకుంది. దాదాపు 65 సంవత్సరాల క్రితమే... గ్రామంలో పేద ప్రజల వైద్య అవసరాల కోసం వీరి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి ఒక ఎకరా భూమిని దానం చేశారు. తాతల కాలం నాటి ఆ నమ్మకాన్ని, ఆశయాన్ని నేటి తరం కూడా అంతే బాధ్యతగా ముందుకు తీసుకెళ్లింది. ఆనాడు ఆసుపత్రి కొరకు కేటాయించిన, నేడు కోట్ల రూపాయల విలువ చేసే ఆ భూమికి సంబంధించిన గిఫ్ట్ డీడ్ పత్రాలను మాజీ సర్పంచ్ పట్లోళ్ల అమరేందర్ రెడ్డి అధికారికంగా ప్రభుత్వానికి అందజేశారు. నేటి రోజుల్లో గజం భూమి కోసం సొంత మనుషులే కొట్టుకుచస్తున్న తరుణంలో... ప్రజా సంక్షేమం కోసం, పేదల ఆరోగ్యం కోసం కోట్ల విలువైన భూమిని ప్రభుత్వ ఆసుపత్రికి గిఫ్ట్ డీడ్ చేసి ఇచ్చిన పట్లోళ్ల అమరేందర్ రెడ్డి కుటుంబానికి ఆత్మకూర్ గ్రామ ప్రజలతో పాటు, జిల్లా ప్రజలు కూడా సెల్యూట్ చేస్తున్నారు. ఇదండీ నిజమైన నిస్వార్థ సేవ అంటే! గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం పంతులు, ఇందూరి రమేష్, కల్వగురి ప్రభు, కొండాపురం రమేష్, గందే వీరన్న, ఇందూరి సదాశివుడు, పల్లె జగదీశ్వర్, గుండ్ల శివకుమార్, కోరామని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్లు పైసలు ఇవ్వకుంటే లోడ్ చేయడం లేదు..

### ఐకెపి కేంద్రంలో రైతు ఆవేదన



రాజాపేట: ఐకెపి కేంద్రంలో బస్తాకు రెండు రూపాయలు ఇస్తేనే లారీ డ్రైవర్లు లోడ్ చేసుకుంటున్నారని, లేకుంటే వడ్లను వదిలేసి వెళుతున్నారని ఒక రైతు తన ఆవేదనను శనివారం విలేకరులకు తెలిపారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని బసంతపురం గ్రామం లో రాపాక తిరుపతి సిసి లో వడ్లు పోయడం జరిగింది. సుమారు 15 రోజులు తర్వాత 21న వడ్లు లారీ రావడం జరిగిందన్నారు. సీరియల్ ప్రకారంగానే వడ్లు పోవడానికి మహిళా సంఘం అంగీకరిం చిందని, ఆ రోజు రాత్రి 9 గంటలకు వడ్లు మొత్తం 133 బస్తాలు ఒక బస్తా 41 కిలో 300 గ్రాములు కాంట కావడంతో లారీలో నా వడ్లు 82 బస్తాలు లోడ్ చేసి పంపినట్లు తెలిపారు. మిగతా 51 బస్తాలు సిసి లో ఉన్నవి రోజు నైట్ హమాలికి పైసలు ఒక బస్తాకు 28 రూపాయలు అదనంగా లారీ డ్రైవర్‌కు రెండు రూపాయలు అదనంగా కావాలని అడిగారన్నారు. ఎందుకు అని అడగగా సమాధా నం లేదని, మరుసటి రోజు అనగా శుక్రవారం డీసీఎం రావడం జరిగిందని, పైసలు ఎందుకు అని అడిగానని నా వడ్లు 51 బస్తాలు పెట్టకుండా వేరే వాళ్ళవి డీసీఎం లోడ్ చేసి పంపించారన్నారు. నా వడ్లు ఎందుకు పంపలేదు అని అడగగా మొన్న రెండు రూపాయలు ఈరోజు మూడు రూపాయలు నువ్వు ఇవ్వలేదు, అందుకే వడ్లు పోలేదు. అందుకే నీవి ఆపినమని చెప్పారన్నారు. ఐకెపి కేంద్రంలో దళారీ వడ్లు తెచ్చి కాంట బెట్టడంతో మరి రైతులెక్కడ పోవాలన్నారు. కేంద్రంలో దళారులు కమిషన్‌తో పనులు చేసుకుంటున్నారని జిల్లా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలన్నారు.

## పేదలకు ఆరోగ్య భరోసా.. 'సీఎంఆర్ఎఫ్'




ఖమ్మం: కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో అత్యవసర వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల తన క్యాంప్ కార్యాలయంలో ఉభయ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన 150 మంది లబ్ధిదారులకు తన సిఫారసుతో మంజూరైన రూ.44 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారిలతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ?ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ పేదప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ, లబ్ధిదారుల దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించి, అండగా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులంతా ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వందమంది ఆటో డ్రైవర్లకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెట్టుగూడ స్మశానవాటిక కబ్జాపై కాంగ్రెస్ ఫిర్యాదు

సికింద్రాబాద్ : మెట్టుగూడ డివిజన్‌లో ఉన్న స్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించి వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆడం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో డీసీసీ జనరల్ సెక్రటరీ రాజేందర్ యాదవ్ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ మంగతాయారుకు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ, దశాబ్దాలుగా ప్రజలు అంత్యక్రియల కోసం ఉపయోగిస్తున్న స్మశానవాటిక స్థలాన్ని మాజీ కార్పొరేటర్ ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ప్రజల అవసరాలకు కేటాయించిన పవిత్ర స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు

## ప్రభుత్వ భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌పై విచారణ చేపట్టాలని వినతి



శాయంపేట : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన చల్ల సంజీవరెడ్డి గతంలో ఎస్సారెస్పీ చైర్మన్‌గా పని చేసిన సమయంలో ప్రభుత్వ భూమిని అక్రమంగా తన కుటుంబ సభ్యుల పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు శాయంపేట గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ దేనంపల్లి సుమన్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఎస్సారెస్పీ 31 డీబీఎం కెనాల్‌కు ఆనుకొని ఉన్న సీతకుంటకు సంబంధించిన ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 540, 542, 543లను చల్ల సంజీవరెడ్డి తన కుమారుడు చల్ల తిరుపతిరెడ్డి పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని గ్రామ ప్రజల్లో ఆరోపణలు ఉన్నాయని తెలిపారు.

ఈ భూమి ప్రభుత్వానికి చెందినదిగా ఉండగా.. అధికార దుర్వినియోగంతో అక్రమ రిజిస్ట్రేషన్ జరిగినట్లు అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. సంబంధిత సర్వే నెంబర్లపై, అలాగే సీతకుంట చెరువుపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి అక్రమణకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. అక్రమాలు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# సవాళ్ల మధ్య మరింత ముందుకు

ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు భారత రాజకీయ రంగంలో పలు మార్పులను సూచిస్తున్నాయి. మొదటిది, కేరళంలో వామపక్ష ప్రజాతంత్ర ( ఎల్.డి.ఎఫ్ ) ప్రభుత్వం చారిత్రాత్మకమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినప్పటికీ ఓటమిని చవిచూడటం మన వైపు నుండి తీవ్ర ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది. రెండవది, పశ్చిమ బెంగాల్‌లో బిజెపి విజయం, అసోంలో మళ్లీ అధికారం చేపట్టడం, పుదుచ్చేరిలో ఎన్.డి.ఎ తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పరచడం బిజెపి ఎన్నికల వ్యూహాత్మక బలాన్ని నొక్కి చెబుతున్నాయి. మూడవది, తమిళనాడులో టి.వి.కె వంటి సరికొత్త పార్టీ ఆవిర్భవించిన కొద్ది కాలంలోనే అనూహ్య విజయం సాధించడం ప్రజలు ఒక సానుకూల మార్పు కోసం ఎంతగానో ఆరాటపడుతున్నారనే వాస్తవానికి అద్దం పడుతోంది.కేరళం?: కేరళం విషయానికి వస్తే, అధికారం కోల్పోయిన ఎల్.డి.ఎఫ్ మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన దాదాపు అన్ని వాగ్దానాలను అమలు చేయగలిగింది. తీవ్ర పేదరికాన్ని నిర్మూలించడం, సామాజిక భద్రతా పింఛన్లను అందరికీ వర్తింపజేయడం ద్వారా సంక్షేమ రంగంలో ఈ ప్రభుత్వం దేశానికే ఒక మార్గదర్శిగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం విధించిన ఆర్థిక, పరిపాలనాపరమైన ఆంక్షల నడుమ కూడా, వ్యవసాయ, పారిశ్రామిక, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో రాష్ట్రం భారీ పురోగతిని సాధించింది. మన దేశ సమాఖ్య స్ఫూర్తిని రక్షించే పోరాటంలో ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వ హయాంలో కేరళం దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా అగ్రగామిగా నిలిచింది. గత పదేళ్లలో దేశంలో ఒక్క మతపరమైన హింసాత్మక ఘటన కూడా చోటు చేసుకోని ఏకైక రాష్ట్రంగా కేరళ నిలిచింది. అయినప్పటికీ దశాబ్ద కాలం అధికారంలో ఉన్న ఎల్.డి.ఎఫ్ ఓటమి చవి చూసింది. అలాగే, కేరళం చరిత్రలో మొదటిసారిగా బిజెపి అసెంబ్లీలో మూడు స్థానాలను గెలుచుకోగలిగింది. ఇది అత్యంత ప్రమాదకరమైన పరిణామం, దీనిని అడ్డుకోవడానికి పార్టీ శాయశక్తులా కృషి చేస్తుంది. అయితే, మతతత్వ శక్తుల పట్ల కాంగ్రెస్ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరి, మెతక ధోరణి ఈ రెండూ కేరళంలో బిజెపి ఎదుగుదలకు దారి తీశాయని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ అంశాన్ని కచ్చితంగా బట్టబయలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికల్లో సి.పి.ఎం-ఎల్.డి.ఎఫ్ అనూహ్యంగా ఎదురుదెబ్బ తిన్నాయి. 5 జిల్లాల్లో ఎల్.డి.ఎఫ్ తరపున ఒక్క ప్రతినిధి కూడా ఎన్నిక కాలేదు. 1977లో అత్యయిక పరిస్థితి (ఎమర్జెన్సీ) కాలంలో జరిగిన అకృత్యాలకు వ్యతిరేకంగా దేశమంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు వేసినప్పుడు, కేరళం ప్రజలు కాంగ్రెస్ కూటమిని తిరిగి అధికారంలోకి తెచ్చారు. అప్పట్లో సిపిఎం నేతృత్వంలోని ప్రతిపక్షానికి అసెంబ్లీలో 30 కంటే తక్కువ సీట్లు వచ్చాయి. లోక్‌సభలో ఒక్క సీటు కూడా రాలేదు. కానీ 1980లో మనం మళ్లీ బలం పుంజుకోగలిగాము.పార్టీకి చెందిన 5 లక్షల కంటే ఎక్కువ మంది సభ్యులం: దరినీ చేరుకోవడానికి కేరళ రాష్ట్ర కమిటీ నిర్మాణపరమైన ప్రణాళికను రూపొందించింది. 35,000 కంటే ఎక్కువ శాఖలు, స్థానిక కమిటీలు, ఏరియా కమిటీలు, జిల్లా కమిటీలలో భాగమైన వారందరినీ కలిసి, పార్టీ సానుభూతిపరులు, ఎల్.డి.ఎఫ్ మద్దతుదారులలోని కొన్ని తరగతుల ప్రజానీకం మనకు ఎందుకు ఓటు వేయలేదనే దానిపై లోతైన చర్చలు జరుపుతాయి. మొత్తం పార్టీ సభ్యత్వం, సానుభూతిపరులు ఈ చర్చల ద్వారా పొరబాట్లను సరిదిద్దుకోవడానికి, దిశా నిర్దేశం చేసుకోవడానికి ఒక ప్రణాళిక రూపొందించుకోవాలని నిర్ణయించాం. పైనుండి కింది స్థాయి వరకు మన లోపాలపై విమర్శ, ఆత్మవిమర్శతో కూడిన చర్చలు జరగాలని ఆశిస్తున్నాము. అన్ని స్థాయిలలోనూ దిద్దుబాటు చర్యలు చేపట్టబడతాయి. అసోం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్: అసోం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లలో బిజెపి గెలుపు హిందుత్వ-మతతత్వ, మితవాద శక్తుల ఆధిపత్యాన్ని స్పష్టం చేస్తోంది. ఇది లౌకిక, ప్రగతిశీల, ప్రజాస్వామ్య శక్తులన్నింటికీ తీవ్ర ఆందోళన కలిగించే విషయం. పశ్చిమ బెంగాల్‌లో, అవినీతిమయమైన తృణమూల్ కాంగ్రెస్ (టి.యం.సి) ప్రభుత్వంపై ఉన్న తీవ్ర ప్రజా వ్యతిరేకత, కేంద్ర ప్రభుత్వ పరిధి లోని సంస్థల దుర్వినియోగం, అలాగే ఎన్నికల కమిషన్ కుతంత్రాలు, ఎస్.ఐ.ఆర్ (సర్) ప్రక్రియల ద్వారా బిజెపి లబ్ధి పొందింది. అసోం, పశ్చిమ బెంగాల్‌లలో బిజెపి మతపరమైన విభజన, విద్వేషపూరిత ప్రచారాల ద్వారా విజయం సాధించింది. రెండు రాష్ట్రాల్లోనూ భారీగా డబ్బు కుమ్మరించారు. ఈ రెండు రాష్ట్రాల్లోనూ పార్టీ మన ఓట్ల శాతాన్ని స్థిరంగా నిలబెట్టుకున్నది. పశ్చిమ బెంగాల్‌లో ఒక శాసనసభా స్థానాన్ని గెలుచుకున్నాము. కాబట్టి, కార్మికుల హక్కులు, లౌకికవాదం, సమాఖ్య స్ఫూర్తిని రక్షించడంలో సిపిఎం స్వరం పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో మళ్లీ వినబడుతుంది.

తమిళనాడు: తమిళనాడులో, సిపిఎం నాయకత్వంలోని వామపక్షాల సమయానుకూల జోక్యం ద్వారా... ప్రజల తీర్పును తారుమారు చేయాలనే బిజెపి ప్రయత్నాలకు అడ్డుకట్ట పడింది. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు బిజెపి-ఆర్ఎస్ఎస్ కూటమికి రాజకీయ ఏజెంట్లుగా వ్యవహరించడం మనం చూశాం. తమిళనాడులో ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. బిజెపి తో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేసిన ఎఐఎడిఎంకె నాయకత్వంలో ఇతర చిన్నా చితకా పార్టీలతో ఒక అవకాశవాద కూటమిని ఏర్పాటు చేసి, ఆర్ఎస్ఎస్‌కు అనుకూలమైన ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి ప్రయత్నాలు జరిగాయి. అతి పెద్ద పార్టీ నాయకుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తానని పలుమార్లు కలిసినప్పటికీ, అతనితో పదవీ ప్రమాణ స్వీకారం చేయించడానికి గవర్నర్ వెనుకాడటం వంటి పరిణామాల వెలుగులోనే చూడవలసి ఉంటుంది. అందువల్ల, తమిళనాడులో బిజెపి ఉన్న ఏ కూటమి కూడా అధికారంలోకి రాకుండా చూడటం, రాష్ట్రాన్ని రాష్ట్రపతి పాలన కిందకు వెళ్లకుండా నిరోధించడం అత్యవసరంగా సిపిఎం భావించిం ది. ఎందుకంటే రాష్ట్రపతి పాలన అంటే బిజెపి ప్రత్యక్ష పాలనే.పొదుపు చర్యలు: ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రధానమంత్రి పొదుపు చర్యలను ప్రకటించడం, భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా, సురక్షితంగా ఉందంటూ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేపదే చేస్తున్న వాదనల లోగుట్టును బట్టబయలు చేస్తోంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిణామాలు తీవ్ర ఆర్థిక మాంద్యానికి దారి తీసే పరిస్థితి నెలకొని ఉన్నది. వినియోగాన్ని తగ్గించుకోవాలని, పొదుపును పాటించాలని సాధారణ ప్రజల పై భారం వేసే బదులు, అమెరికా తన సైనిక దురాక్రమణను నిలిపివేయాలని, హర్మూజ్ జలసంధి ద్వారా నిరంతరాయంగా రవాణా సాగేలా చూడాలని డిమాండ్ చేయడంలో మోడీ ప్రభుత్వం దక్షిణార్ధ దేశాల సరసన నిలబడాలి. కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మక దూరదృష్టితో వ్యవహరించి, భారతదేశ చమురు దిగుమతుల వనరులను వైవిధ్యభరితంగా మార్చుకుని ఉంటే, దేశం ఈరోజు ఇంతటి దుర్బల స్థితిలోకి నెట్టబడేది కాదు. వచ్చే నెలలో వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో, రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చూడటం అత్యవసర జాతీయ ప్రాధాన్యతగా మారాలి. ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడినా అది ఆహార ఉత్పత్తిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. దీనివల్ల లక్షలాది మంది భారతీయుల జీవనోపాధి, దేశ ఆర్థిక వ్యవస్థ రెండూ తీవ్ర సంక్షోభంలో మునిగిపోతాయి. ఎరువుల సరఫరాను సుగమం చేయడానికి, ఆలస్యం చేయకుండా వాటిని పంపిణీ చేయడానికి మోడీ ప్రభుత్వం తక్షణమే సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలి. కానీ మోడీ ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా అమెరికా-ఇజ్రాయిల్ కూటమితో షరీకవడం ద్వారా దేశ ఆర్థిక ప్రయోజనాలను రక్షించడంలో విఫలమైంది. ఇరాన్‌పై ఆ రెండు దేశాల దురాక్రమణ ఈరోజు భారతదేశం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులకు ప్రత్యక్ష కారణమైంది. ఎన్నికల్లో మోసపూరితమైన తప్పుడు ప్రచారం ద్వారా ఓట్లు సాధించే ప్రయత్నంలో భాగంగా ఈ ఆర్థిక లోటుపాట్లను ఎన్నికలకు ముందు ప్రజల నుండి ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారు. లేబర్ కోడ్‌లు: ఎన్నికల ఫలితాలు ప్రకటించిన కేవలం నాలుగు రోజులకే సెంట్రల్ రూల్స్ నోటిఫికేషన్ ద్వారా లేబర్ కోడ్‌లను అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం తన మోసపూరితమైన వైఖరిని బయట పెట్టుకుంది. ఈ లేబర్ కోడ్‌లను 2026 ఏప్రిల్ 1 నుండి అమలు చేయాలని ప్రభుత్వం భావించినప్పటికీ, అసెంబ్లీ ఎన్నికలు ముగిసే వరకు నోటిఫికేషన్‌ను ఉద్దేశపూర్వకంగా వాయిదా వేసింది. తద్వారా, న్యాయమైన కనీస వేతనాలు, మానవీయ పని వేళలు, గౌరవప్రదమైన జీవన పరిస్థితులను డిమాండ్ చేస్తూ కార్మికులు చేసిన విస్తృత పోరాటాలను, ప్రదర్శనలను అది నిర్లక్ష్యం చేసింది. ఇది బిజెపి కార్మికవర్గ వ్యతిరేక ధోరణికి ప్రబల నిదర్శనం. ఈ నేపథ్యంలో, కొత్తగా కేంద్రం నోటిఫై చేసిన నిబంధనలను ప్రస్తుత రూపంలో అమలు చేయడానికి బదులుగా, భారత రాజ్యాంగం తమకు కల్పించిన శాసన అధికారాలను ఉపయోగించి లేబర్ కోడ్‌లకు తగిన సవరణలను తీసుకురావాలని, కార్మికుల హక్కులను రక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు పార్టీ పిలుపునిచ్చింది. గత రెండు నెలలుగా, దేశ రాజధాని ప్రాంతం (ఎన్.సి.ఆర్) అనూహ్యమైన, ఆకస్మిక కార్మిక వర్గ పోరాటాల ఉధృతిని ఎదుర్కొంది. ప్రధానంగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, వలస కార్మికులు, అసంఘటిత రంగంలో పనిచేసేవారు ఈ నిరసనలకు నాయకత్వం వహించారు. వీరిలో చాలామంది ఇటీవల పనిలో చేరిన యువ కార్మికులు. దాదాపు అన్ని సందర్భాల్లోనూ, ఈ పోరాటాలు ప్రధాన కార్మిక సంఘాల నాయకత్వం లేకుండానే సహజసిద్ధంగా చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం అణచివేతకు పాల్పడింది. ఫలితంగా వందలాది మంది కార్మికులను అరెస్టు చేశారు. వారిలో పలువురు ఇప్పటికీ జైలులోనే ఉన్నారు. అయినప్పటికీ, ఈ నిరసనల స్థాయి, ఉద్యమ పట్టుదల దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం కావడంతో సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాల పెంపును ప్రకటించేలా చేశాయి. ఆ పెంపు ఇప్పటికీ చాలా తక్కువగా ఉన్నప్పటికీ. ప్రజల జీవితాలు, జీవనోపాధి ప్రతికూలంగా ప్రభావితమవుతున్న ఈ అల్లకల్లోల సమయాల్లో, ఎర్రజెండా మాత్రమే ప్రజలకు నిజమైన ఊరటనిస్తుందని మరోసారి రుజువైంది. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల మీద ప్రజలు ఇచ్చే సూచనలు, సలహాల ఆధారంగా రాబోయే కాలంలో ప్రజలను వేధిస్తున్న సమస్యలను పార్టీ మరింత ఉధృతంగా చేపడుతుంది. అన్ని సవాళ్ల మధ్య పార్టీ మరింత ఎదిగేందుకు తగిన దిద్దుబాటు చర్యలను కూడా తీసుకుంటాము.

## ఇండియాలో 4 శాతమే పెరుగుదల...

న్యూఢిల్లీ, : పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొంది. హర్మూజ్ మూసివేతతో గల్ఫ్ నుంచి యురోపియన్ యూనియన్‌తోపాటు ఆసియాలోని వివిధ దేశాలకు ఇంధన సరఫరా ఆగిపోయింది. దీంతో చాలా దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. అయితే ఇరాన్ శత్రు దేశాలు మినహా మిగతా ఓడలు వెళ్లడానికి అనుమతి ఇచ్చింది. అయితే హర్మూజ్‌లో ట్రాఫిక్ కారణంగా నౌకల ప్రయాణం క్లిష్టంగా మారింది. దీంతో చాలా దేశాలు చమురు ధరలు పెంచాయి. యుద్ధం ప్రారంభమైన రెండు నెలల తర్వాత భారత్ కూడా ఇంధన ధరలు పెంచింది. దీనిపై విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి.ఈ ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మే 15 వరకు లీటర్ పెట్రోల్‌పై మయన్మార్ 89.7% వరకూ, లీటర్ డీజిల్‌పై 112.7% వరకూ ధరలు పెంచింది. ప్రపంచంలో ఇదే అత్యధిక పెంపు. ఇది గ్లోబల్ సరఫరాచైన్ కల్తీ, స్థానిక పాలనా వ్యవహారాలు లేదా కరెన్సీ సంక్షోభాల సంక్లిష్ట క్రియాచక్రాల ఫలితం కావచ్చు. చిన్న మార్కెట్లలో ఈ రకమైన భారీ ఒత్తిడి వాళ్ల ఆర్థిక వ్యవస్థలను నేలమాట చేస్తుంది. ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు దూకుడు, సరుకుల ధరలు అనూహ్యంగా పెరగటం, సాధ్యమైన సామాజిక అసంతృప్తికి కారణమవుతుంది.మన దాయాది దేశం పాకిస్తాన్‌లో పెట్రోల్ ధరలు 54.9 శాతం, డీజిల్ ధరలు 44.9 శాతం పెరిగాయి. మయన్మార్ తర్వాత పాకిస్తాన్‌లోనే గరిష్టంగా పెరిగింది. ఇక యూఏఈలో 52.4% (పెట్రోల్), 86.1% (డీజిల్) పెంపు, సాధారణంగా ఆయా దేశాల్లోని సబ్సిడీ తగ్గింపు లేదా గ్లోబల్ పెట్రోల్ వాహక ధరల ప్రభావం సూచిస్తుంది. అమెరికా వంటి పెద్ద మార్కెట్లలో పెట్రోల్ 44.5%, డీజిల్ 48.1% పెరగడం అనేది అంతర్జాతీయ పరిస్థితులకు అద్దం పడుతోంది.

చైనా, ఫ్రాన్స్ నుంచి మధ్యంతర స్థాయిల వరకు చైనా (పెట్రోల్



21.7%, డీజిల్ 23.7%), ఫ్రాన్స్ (పెట్రోల్ 20.9%, డీజిల్ 31%)లో మధ్యస్థాయిలో పెరగడం, వీరు ప్రపంచ ఆర్థిక సంక్షోభాల బరువును కొంత మినహాయించుకుని ఉన్నప్పటికీ ఇంకొంచెం బాధ్యత హామిలా ఉంటుందని చూపిస్తుంది. ఇవి ఉత్పత్తి కనెక్టెడ్ డిమాండ్ మార్పులు, సంచార విధానాల తాత్కాలిక అనీయతలతో కూడా రెట్టింపు కాదు.భారతంలో పెట్రోల్ ధర 4.2%, డీజిల్ 4.4% తక్కువగా కనిపిస్తుంది. ప్రభుత్వ సబ్సిడీలు లేదా పండిత కార్డుల ద్వారా ధరల నియంత్రణ కొనసాగడం. పౌర వాహనుల పై మోతాదులో డిమాండ్ పెరుగుదల కాకపోవడం లేదా స్థానిక మద్దతు విధానాలు.లేదా కరెన్సీ వాల్యూమ్స్, పర్థిత రిఫైనరీ అవుట్‌పుట్ పరిస్థితులు తాత్కాలికంగా భారత ధరలను వశీకరించినట్లై ఉంటుంది. ఈ పరిమిత పెంపు అన్ని సందర్భాలలో ప్రజలకి ఉపశమనం ఇవ్వవచ్చు. కానీ అది దీర్ఘకాలంలో ఖర్చును ప్రభుత్వ బడ్జెట్‌పై హెల్త్ చేసిన రీతిలోకి తీసుకెళ్తుంది. సబ్సిడీలు ఎక్కువసార్లు సంక్షేమ లక్ష్యాలను వేసుకున్నా, సమర్థవంతమైన వినియోగాన్ని ప్రోత్సాహించే లేదా వనరుల దుర్వినియోగానికి దారితీస్తుంది.

## వైఎస్ రాజారెడ్డి అరచకాలు అన్నీఇన్నీకావు



**వైఎస్ మరణం ఎలా జరిగిందో అందరికీ తెలుసు**
**జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ అనకాపల్లి ఎంపి సిఎం రమేశ్**

అమరావతి,మే23 : పులివెందులలో వైఎస్ రాజారెడ్డి చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ చెప్పుకొచ్చారు. వైఎస్ ఎలా చనిపోయారో అందరికీ తెలుసునని... ఈ విషయంలో జగన్ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని సెటైర్లు గుప్పించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రౌడీషీట్ ఉందని విమర్శించారు. ఓ కులాన్ని అడ్డం పెట్టుకుని దొంగతనాలు చేయించి డబ్బు గడించిన చరిత్ర రాజారెడ్డిదని ఎద్దేవా చేశారు. శనివారం అమరావతి వేదికగా మీడియాతో ఎంపీ రమేశ్ మాట్లాడారు. ఓ మైన్ ఓనర్‌ను అంతమొందించి రాజారెడ్డి గనులు దక్కించుకుని ధనవంతుడయ్యారని విమర్శించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మరణాన్ని, మాజీ మంత్రి వివేకారెడ్డి మరణాన్ని జగన్ వేరేలాగా చిత్రీకరిస్తున్నారని ఎంపీ రమేశ్ అన్నారు. వివేకా హత్య కేసులో జగన్ హస్తం ఉందా..?, లేదా..? అనేది ఓపెన్ పోల్ పెట్టాలని సవాల్ చేశారు. ఈ కేసుతో జగన్‌కి సంబంధం లేదని వస్తే తాను రాజకీయాలు వదిలేస్తానని ఛాలెంజ్ చేశారు. ప్రజలకు జగన్ హత్యా రాజకీయాల గురించి తెలిసిపోయిందని.. అందుకే ఆయన ఇప్పుడు తాను మంచివాడిని అని చెబుతున్నారని అన్నారు. వివేకా కేసులో సీబీఐ విచారణ చేసి భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసిందని ప్రస్తావించారు. ఎస్టీ కులాన్ని అడ్డుపెట్టుకుని రాజారెడ్డి దోపిడీలు చేశారని.. ఇలా పోలీసుల రికార్డుల్లో కూడా ఉందని గుర్తుచేశారు. పులివెందులలో పార్నపల్లి గ్రామంలో రాజారెడ్డి చేసిన అకృత్యాలకు ఇంకా సజీవ సాక్షులు ఉన్నారని చెప్పుకొచ్చారు. రాజారెడ్డి ఎందరినో రాజకీయ లబ్ది కోసం హత్య రాజకీయాలు చేశారని ఆరోపించారు. రాజారెడ్డిని హత్య చేసింది ఆయన వల్ల ఇబ్బంది పడిన బాధితులేనని చెప్పుకొచ్చారు. రాజారెడ్డి మీద రౌడీషీట్ సహా పలు కేసులు గతంలో ఉన్నాయని ప్రస్తావించారు. ఆ సమయంలో చంద్రబాబు సీఎం కాదని.. టీడీపీ ప్రభుత్వమే లేదని ఎంపీ సీఎం రమేశ్ పేర్కొన్నారు.

### ఉద్రిక్తతకు దారి తీసిన బీఆర్ఎస్ ధర్నా.. జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్



తూప్రాన్: ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యం పై బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంటేరు ప్రతాప్ రెడ్డి రైతులు కార్యకర్తలతో చేసిన ధర్నా తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం దండుపల్లి పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించాడు. రైతులతో కలిసి ఇబ్బందులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన జాతీయ రహదారి 44 బైఠాయించి ధర్నాకు దిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో బారీగా ట్రాఫిక్ జామ్ అవ్వడంతో సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్ఐ సుభాష్ గౌడ్ లు సిబ్బందితో కలిసి చెదరగొట్టగా తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ధర్నా విరమణ చేయకుండా మొండిగా కూర్చోవడంతో కొద్దిగా తోపులాట జరిగింది. అనంతరం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల పట్ల ప్రభుత్వం వహిస్తున్న తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెండు రోజుల్లో ధాన్యం తరలింపు పూర్తి కాకపోతే వెయ్యి మంది తో జాతీయ రహదారి నిర్బంధం చేస్తామని హెచ్చరించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఇమంపూర్ శేఖర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, అర్జున్, బిక్షపతి, సర్పంచి సాయి కుమార్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

### తండ్రీకొడుకుల దహన సంస్కారాలు చేసిన..

## రెండు గ్రామాల ప్రజలు



జనగామ జిల్లా : జనగామ జిల్లా లింగాల గణపురంలో జరిగిన సంఘటనలో లింగాల గణపురం, బండ్లగూడ గ్రామాల ప్రజలు మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. బండ గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో తండ్రి కొడుకులు ఇద్దరు గుండంలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బండ్లగూడెం కారోబార్ మహేందర్ కు పోలీసులు జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పగించారు. వారికి ఎవరూ లేకపోవడంతో రెండు గ్రామాల ప్రజలే ముందుకు వచ్చి బంధువులుగా మారి చేయి చేయి కలిపి, చితి పేర్చి ఇద్దరికీ శనివారం దహన సంస్కారాలు చేశారు.మృతులు వలయూరు లక్ష్మీనరసింహచార్యులు, అతని కుమారుడు పవన్ కుమార్ ఆచార్య మృతదేహాలను ట్రాక్టర్ ద్వారా లింగాల గణపురంలోని స్మశాన వాటికకు తీసుకొచ్చారు. వారి కులమత ఆచారం ప్రకారం మృతదేహాలకు మొదట పూజలు చేయాల్సి ఉండగా.. లింగాల గణపురం ఎస్ఐ బండి శ్రావణ్ కుమార్ పాలకుర్తి నుండి పూజా పూజారిని రప్పించి పూజలు జరిపించారు. అనంతరం రెండు గ్రామాల ప్రజలు ఆ రెండు చితిలపై చేర్చి దహన సంస్కారాలు జరిపించారు. ఆ కార్యక్రమంలో దేశ్ముఖ లింగాల సింధు దీపక్ రెడ్డి, లింగాల గణపవరం సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు, బండ్లగూడెం మాజీ సర్పంచ్ కాటన్ విజయ కుమారస్వామి, నాయకులు వంచ మహేశ్వర్ రెడ్డి, రామ్ రెడ్డి, బిట్ల నాగభూషణం, బోయిని జంపి, కడకంచ రవి, లింగాల గణపురం ఉపసర్పంచ్ గట్టగల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూమా మౌనికకు దారేది..!



కర్నూలు, : భూమా మౌనిక రెడ్డి రాజకీయ అరంగేట్రం ఖాయం అని తేలిపోయింది. ఈ విషయాన్ని స్వయంగా సినీ నటుడు ఆమె భర్త మంచు మనోజ్ వెల్లడించారు. భూమా మౌనికా రెడ్డికి రాజకీయాలు కొత్త కాదని ఆయన చెప్పుకొచ్చారు. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి వారసురాలిగా ఆమె భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారు అని మనోజ్ సంచలన ప్రకటన చేశారు. దీంతో రాయల సీమ రాజకీయాలతో పాటు కర్నూల్ ఆళ్ళ రాజకీయాల్లో కొత్త చర్చ వేడిగా వాడిగా రాజుకుంటోందివిషయానికి వస్తే భూమా కుటుంబానికి కర్నూలు జిల్లాలో ఎంతటి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయో అందరికీ తెలిసిందే. రాజకీయంగా ఆ కుటుంబం జిల్లాలో కీలక పాత్ర పోషించింది. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి దంపతులు రాజకీయాల్లో తమదైన శైలిలో ప్రాధాన్యతతో కూడిన పాత్ర పోషించారు. వారు దివంగతులు కావడంతో ఆ కుటుంబంలో బిడ్డలు ఇపుడు రాజకీయంగా తమ అవకాశాల కోసం ఎవరి ప్రయత్నాలలో వారు ఉన్నారు. ఇప్పటికే భూమా నాగిరెడ్డి దంపతుల రాజకీయ వారసురాలిగా రంగ ప్రవేశం చేసిన అఖిల ప్రియ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు..గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి కూడా అయ్యారు. ప్రస్తుతం ఆమె ఆళ్ళగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యేగా టీడీపీ తరఫున ఉంటూ గట్టి పట్టు సాధించారుఇదిలా ఉంటే భూమా నాగిరెడ్డి దంపతుల రెండవ కుమార్తె మౌనిక రెడ్డి ఇప్పుడు రాజకీయాల వైపు చాలా ఆసక్తిగా చూస్తున్నారు అని అంటున్నారు. మంచు మనోజ్ ఈ విషయాని ధృవీకరించడంతో పాటు మౌనికా రెడ్డిది రాజకీయ కుటుంబమే అని స్పష్టం చేయడంతో భూమా మౌనిక రెడ్డి రాజకీయానికి తెర లేచినట్లు అయింది. భూమా కుటుంబంలో ఇద్దరు ఆడబిడ్డలు ఒక సోదరుడు రాజకీయ వారసత్వం విషయంలో పోటీ పడే పరిస్థితి వచ్చిందా అన్న చర్చ కూడా ఉంది. అయితే అఖిలప్రియకు గతంలో మౌనికా రెడ్డి రాజకీయంగా అండగా నిలిచి ఆమె విజయం వెనక ఉన్నారు. ఇక వారి సోదరుడు జగద్విఖ్యాత రెడ్డి కూడా అఖిలప్రియ వెంట ఉన్నారు. మౌనికా రెడ్డి రాజకీయాల్లోకి వస్తే ఆమె దారి ఏ వైపు అన్నది పెద్ద ప్రశ్నగా ఉంది. ఇక భూమా మౌనిక రెడ్డి రాజకీయంగా తన సొంత దారిలో వెళ్తారా అన్నది కూడా చర్చకు వస్తోంది. ఆమెకు మంచు మనోజ్ పూర్తి మద్దతుగా నిలుస్తారని చెబుతున్నారు. ఇప్పటికే సేవా కార్యక్రమాలు చేస్తూ ఈ దంపతులు ప్రజల మన్నన పొందుతున్నారు. రాజకీయాలు పట్ల ఆసక్తి కూడా ఉన్నట్లుగా ప్రకటనల ద్వారా తెలియజేస్తున్నారు. మంచు మనోజ్ తన పుట్టినరోజు సందర్భంగా తన సతీమణి రాజకీయ రంగ ప్రవేశం మీద తాజాగా కీలక వ్యాఖ్యలే చేశారు. దాంతో ఆమె ఎక్కడి నుంచి పోటీ చేస్తారు, ఏది పార్టీ నుంచి చేస్తారు, ఎంపీగానా లేక ఎమ్మెల్యేగానా ఇవన్నీ చర్చకు దారి తీస్తున్నాయిఇక భూమా కుటుంబానికి తెలుగుదేశం పార్టీతోనూ వైసిపితోనూ ప్రజా రాజ్యంతోనూ సంబంధాలు ఉన్నాయి. భూమా దంపతులు ఈ మూడు పార్టీల నుంచి ప్రజా ప్రతినిదులు అయ్యారు. దాంతో తెలుగుదేశంలో అక్క అఖిలప్రియ రాజకీయంగా స్థిరపడినందున మౌనికా రెడ్డి వేరే ప్రత్యామ్నాయలు చూసుకుంటారా అన్న చర్చ కూడా సాగుతోంది. ప్రజారాజ్యంలో భూమా దంపతులు పనిచేసిన కారణంగా జనసేనలో ఏమైనా అవకాశం సంపాదించి అక్కడ నుంచి పోటీ చేస్తారా అన్నది కూడా మరొక చర్చగా ఉంది. ఏది ఏమైనా భూమా మౌనిక రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం మాత్రం కర్నూలు జిల్లా రాజకీయాల్లో కొత్తగా సంచలన కలిగించే అవకాశం ఉంది. అక్క చెల్లెలు ఇద్దరూ సర్దుబాటు రాజకీయంగా ముందుకు సాగుతారా లేక ఎదురు బొదురు నిలిచి పోటీ చేస్తారా, అది కూడా వేరు వేరు పార్టీ నుంచి రాజకీయంగా ముందుకు వస్తారా అన్నది సైతం చూడాల్సి ఉంది. భూమా కుటుంబ వారసత్వం ఎవరిది అన్న ప్రశ్నకు జవాబుగా అఖిల ప్రియా ఉన్నారు. మరి పోటీగా మౌనిక రెడ్డి వస్తే మాత్రం రాజకీయం ఆళ్లగడ్డ నుంచి కర్నూలు జిల్లా వరకు రసకందాయంలో పడే అవకాశం ఉందని చెప్పక తప్పదు.

## కొమురవెల్లిలో బెల్ట్ షాపులు బంద్



కొమురవెల్లి: రోజు రోజుకు బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలకు అడ్డూ అదుపు లేకుండాపోయింది. కొమురవెల్లిలో గల్లీకో బెల్ట్ షాపు కావడంతో మద్యం ప్రియులు ఉదయం నుంచే మత్తులో తుగుతు న్నారు. మద్యం ప్రియుల అవసరాలను బెల్ట్ షాపు నిర్వాహకులు ఆసరాగా చేసుకొని ఇష్టం వచ్చినట్లు డబ్బులు దండుకుంటున్నారు. ఇట్టి విషయంపై స్థానిక ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా బహిరంగం గానేఅధికారులపై మండిపడ్డాడు. ప్రజల ఆరోగ్యంతో పాటు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు, ప్రజావాణిలో కలెక్టర్లకు వినతులు చూశాం. బెల్ట్ షాపులను అరికట్టాలనే ఉద్దేశంతో శనివారం కొమురవెల్లి సర్పంచ్ గొల్లపల్లి పద్మ, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో బెల్ట్ షాపులను నిషేధిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కరుణాకర్, ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, వార్డు సభ్యులు ముత్యం స్వప్న, మహాదేవుని శేషు, గజ్జె వెంకటేష్, కడమంచి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## 'గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి'



అర్వపల్లి, మే 23 : గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధులను విడుదల చేయాలని బీఆర్ఎస్ సర్పంచుల ఫోరం డిమాండ్ చేసింది. శనివారం అర్వపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు సర్పంచులు మాట్లాడారు. గత రెండేళ్లుగా గ్రామాల్లో వాడుకున్న కరెంట్ బిల్లు బకాయిలను ఇప్పుడు చెల్లించాలని సర్పంచులపైన ఒత్తిడి తీసుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.4 వేల చొప్పున ఆసరా ఫించన్ అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీకి ఇచ్చే ఎస్ఎఫ్‌సీ నిధులను విడుదల చేయకుండా తాత్సారం చేయడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుం దన్నారు. జనవరి నెలలో సీఎం రేవంత్ రెడ్డి తన కొడంగల్ నియో జకవర్గంలో జరిగిన సర్పంచుల సమ్మేళనం సభలో ఇచ్చిన మాట ప్రకారం ఎస్డీఎఫ్ నిధుల నుంచి పెద్ద గ్రామ పంచాయతీకి రూ.10 లక్షలు, చిన్న గ్రామ పంచాయతీకి రూ.5 లక్షల చొప్పున విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ సర్పంచులు ఉన్న గ్రామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరులో వివక్ష చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలు టీఎస్ బిపాస్ ద్వారా ప్రతి నెలా చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే సర్పంచుల గౌరవ వేతనం నెలనెలా క్రమం తప్పకుం డా చెల్లించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు వల్లపు గంగయ్య, కర్నాటి వెంకన్న, మేడి వీరస్వామి, బానోతు సైదులు, అంకిరెడ్డి వీరాంజనేయులు, నున్న యాదగిరి, కలకోట్ల శైలేందర్, నాయకులు బొడ్డు సోమరాజు, కేలోతు హరిలాల్ నాయక్ పాల్గొన్నారు.

# వైఎస్ కుటుంబానిది రక్త చరిత్ర

### ఫ్యాక్షన్ రాజకీయాలు వారితోనే మొదలు
### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల కేశవ్




అమరావతి,మే23 : ఫ్యాక్షన్ రాజకీయాలకు బీజం వేసింది వైఎస్ కుటుంబం అయితే... జగన్ దాన్ని కొనసాగిస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పయ్యావులతీవ్రంగా విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందులలో వైఎస్ రాజారెడ్డి అకృత్యాలను వివరించారు. జగన్ అరాచక రాజకీయాలపై యువత ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జగన్ బాధితుడు కాదని.. నిందితుడంటూ వ్యాఖ్యానించారు. జగన్ బెంగళూరు నుంచి వచ్చినప్పుడల్లా కొత్త వాదన తెస్తారన్నారు. వివేకా హత్య కేసులో ఏం జరిగిందో నిక్కరు వేసుకున్న కుర్రాడు కూడా చెబుతాడని.. అలాంటి వాటిల్లో కూడా జగన్ అసత్యాలు చెబుతున్నారని అంటూ దుయ్యబట్టారు. వైఎస్ కుటుంబంతోనే రాజకీయాలు నేరమయ్యాయని.. రాజకీయాల్లోకి ఫ్యాక్షన్ తెచ్చారని మంత్రి మండిపడ్డారు. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీమలో ఫ్యాక్షనిజానికి అండగా నిలిచిందని ఆరోపించారు. నాటి ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో పార్నపల్లి అనే గ్రామంలో టీడీపీకి భారీ మెజార్టీ వచ్చిందని.. ఆ గ్రామానికి చెందిన టీడీపీ నేతల ఇళ్లకు డ్రిల్ చేసి డైనమేట్లు పెట్టి పేల్చారని.. ఇదీ రాజారెడ్డి చరిత్ర అని చెప్పుకొచ్చారు. ఓ ఇంటిని డైనమేట్లు పెట్టి పేల్చేసిన ఘటనను ఇప్పటికీ ఎవ్వరూ మరిచిపోలేదన్నారు. తన ప్రత్యర్థుల మీద దాడి చేయించి... అదే సందర్భంలో వేరే చోట ఉన్నట్టు సృష్టించుకోవడం అనేది వైఎస్ కుటుంబంతోనే మొదలైందని అన్నారు.కడప జిల్లాలోని లింగాల మండలంలో ముగ్గురు టాప్ లీడర్లను భయపెట్టి లొంగదీసుకున్నారని పయ్యావుల ఆరోపించారు. ఇలాంటివి పదుల సంఖ్యలో పులివెందులలో జరిగాయన్నారు. రాజారెడ్డి నుంచి మొదలుకుని పులివెందులలో జరిగిన ఘటనలపై పుస్తకం వేస్తామన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక సీమలో ఫ్యాక్షన్ కంట్రోల్లోకి వచ్చిందన్నారు. వైఎస్ కుటుంబం మొదలు పెట్టిన ఫ్యాక్షన్ రాజకీయాలను కంట్రోల్ చేయడానికి 30 ఏళ్లు పట్టిందని తెలిపారు. రప్పా రప్పా అంటే వారితో ఫొటోలు దిగుతారని.. సొంత పార్టీ కార్యకర్త కారు కింద నలిగిపోయినా పట్టించుకోరని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ గొడ్డలి అంటే జగన్ మోహన్ రెడ్డి ఉలికిపాటుకు గురవుతున్నారన్నారు. గొడ్డలిపోటును గుండెపోటుగా చూపించగలరని దుయ్యబట్టారు. 'నిజాలను ప్రజలకు చెప్పాలి... అవగాహన కల్పించాలి. అందుకే గొడ్డలి పార్టీ సమాజానికి హానికరం... గొడ్డలి పార్టీ నెవ్వర్ ఎగైన్' అని స్పష్టం చేశారు. ఓ తరానికి ఉపాధి కల్పించేలా చంద్రబాబు అవకాశాలు సృష్టించారని పయ్యావుల కేశవ్ తెలిపారు. జగన్ ఉపాధి అవకాశాలను పోగొడుతున్నారని మండిపడ్డారు. 800 కంపెనీలను గ్రౌండ్ చేయబోతున్నామన్నారు. 'వ్యవస్థల మీద గొడ్డలి పోటు వేశావ్.. పోలవరం మీద గొడ్డలి వేటు వేశావ్.. పరిశ్రమల మీద గొడ్డలి వేటు వేశావ్.. అందుకే మీది గొడ్డలి పార్టీ. అచ్చెన్న అరెస్ట్ నుంచి చంద్రబాబు అరెస్ట్ వరకు భయం సృష్టించే ప్రయత్నం చేశారు. పొలకెయిన్లతో జగన్ విధ్వంసం చేస్తే... నిర్మాణానికి పొలకె యిన్లను వాడుతున్నాం. నేరం జగన్ నైజం.. నేరమయ రాజకీయాలను గతంలో వైఎస్ కుటుంబం మొదలు పెట్టింది.. దాన్ని జగన్ కొనసాగిస్తున్నారు. వివేకాను చంపిందెవరో సునీతమ్మ చెబుతోంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మృతి వెనుక రిలయన్స్ ఉందన్నారు. తిరిగి వారికే రాజ్యసభ పదవి ఇచ్చారు. వైఎస్ మరణం వెనుక జగన్ పాత్ర ఉందని బొత్స అన్నారు. దానికి సమాధానం చెప్పగలరా..? వైఎస్ఆర్‌ను ముద్దాయిగా చేసింది జగనే అని ఉండవల్లి అరుణ్ కుమార్ స్వయంగా చెప్పారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ముద్దాయిగా చేర్చిన పొన్నవోలుకు పదవి ఇచ్చి గౌరవించారు. పాదయాత్రలో అస్వస్థత గురైనప్పుడు విజయమ్మ వెళ్లారు కానీ... జగన్ వెళ్లలేదు. వైఎస్ మరణం వెనుక ముందుగా విచారించాల్సింది జగన్ మోహన్ రెడ్డినేనని లగడపాటి అన్నారని గుర్తు చేశారు. యువకులు తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని.. ఎవరి చరిత్ర ఏంటో.. యువకులు తెలుసుకోవాలని సూచించారు. ఉద్యోగాలు, ఉపాధి కోసం చంద్రబాబు పరిశ్రమలు తెస్తున్నారని... జగన్ పరిశ్రమలను తరిమేశారంటూ మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఎండల తీవ్రతపై ప్రభుత్వం అలర్ట్

### వడదెబ్బకు 16 మంది మృతి చెందినట్లు గుర్తింపు
### మృతుల కుటుంబాలకు 4లక్షల చొప్పున పరిహారం
### పరిస్థితిపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

హైదరాబాద్,మే23 :రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్‌పై హై అలర్ట్ ప్రకటించినట్లు తెలంగాణ రెవెన్యూ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తీవ్ర ఉష్ణోగ్రతలపై మంత్రి పొంగులేటి సచివాలయంలో శనివారం అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. వడగాల్పులతో 7 జిల్లాల్లో 16 మంది మృతిచెందారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నష్టపరిహారం ఇస్తున్నామని స్పష్టం చేశారు. వచ్చే మూడు రోజులు మరింత తీవ్రంగా హీట్ వేవ్ ఉండనుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ప్రజల ప్రాణ రక్షణెలి తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని తెలిపారు. వడగాల్పులతో ఒక్క ప్రాణం కూడా కోల్పోకూడదని చెప్పుకొచ్చారు. ఎండ తీవ్రతపై ప్రజలకు గంట గంటకు హెచ్చరికలు జారీ చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రజలు బయటకు రావొద్దని సూచించారు. వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, భవన నిర్మాణ కార్మికులు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని నిర్దేశిరచారు. హీట్‌వేవ్‌పై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎండదెబ్బకు గురైన వ్యక్తులకు ఆయా ఆస్పత్రులు అత్యవసర చికిత్స అందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇదిలావుంటే తెలంగాణలో భానుడి భగభగలు తీవ్రరూపం దాల్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండగా, 18కు పైగా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటాయి. పరిస్థితి తీవ్రంగా మారడంతో అధికారులు 18 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్ లోనూ ఉష్ణోగ్రతలు భారీగా పెరిగి 43 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. రాష్ట్రంలోని ఉత్తర, తూర్పు జిల్లాలు తీవ్ర వడగాలుల ప్రభావానికి గురవుతున్నాయి. వడదెబ్బ ప్రభావం ఆందోళనకరంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ కారణంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నా సమయంలో బయటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.అధిక ఉష్ణోగ్రతల కారణంగా అలసటగా ఉంటుంది, గాలిలో తేమ ఎక్కువగా ఉండటం, వేడిగా ఉన్నప్పుడు ఎక్కువగా అలసిపోయినట్లు అనిపిస్తుంది. కండరాల నొప్పి ఉంటుంది. హీట్ ఇంజురీలో శరీర భాగాలు దెబ్బతినే అవకాశం ఉంది. కిడ్నీ, గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంది. హీట్ స్ట్రోక్ తీవ్రమైన సమస్య.. దీనిలో శరీర భాగాలు తీవ్రంగా దెబ్బతింటాయి. దీని కారణంగా మెదడు పనితీరు దెబ్బతింటుంది. స్ట్రోక్ సంభవించవచ్చు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఈ వడదెబ్బ నుంచి తప్పించుకోవాలంటే.. శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేట్‌గా ఉంచుకోవాలి. ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. మధ్యాహ్నం పూట బయటకు వెళ్లకపోవడం మంచిది. షుగర్, బీపీ పేషెంట్లు మెడికేషన్ సక్రమంగా తీసుకోవాలి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు బయట తిరగకపోవడమే మంచిది. అత్యవసర పరిస్థితిలో వెళ్లాల్సి వస్తే.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముదురు రంగు దుస్తులు కాకుండా తేలికపాటి లేత రంగు దుస్తులను ధరించాలి. ఆల్కహాల్ శరీరంలోని నీటి శాతాన్ని తగ్గిస్తాయి. ఎండాకాలంలో మద్యానికి దూరంగా ఉండటం మంచిది. ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లు, ఉప్పు కలిపిన నిమ్మరసం లాంటివి శరీరం కోల్పోయిన లవణాలను తిరిగి భర్తీ చేస్తాయి. దోసకాయలు, పుచ్చకాయలు, దానిమ్మ, బత్తాయి లాంటి పండ్లు తీసుకోవాలి. వేసవిలో తేలికపాటి వ్యాయామాలు ఉదయం 8 గంటల్లోపే ముగించాలి. వడదెబ్బ లక్షణాలు కనిపించగానే చికిత్స అందించాలి. లేదంటే శరీరం పూర్తిగా నిర్జలీకరణం చెంది.. బీపీ, పల్స్ పడిపోయి కొన్నిసార్లు ప్రాణాలు పోవచ్చు.



# ట్రంప్ చైనా పర్యటన విఫలమా! సఫలమా!!



ఈ నెల 14, 15 తేదీలలో ప్రపంచంలో ఇద్దరు శక్తివంతులైన నేతలు చైనా రాజధాని బీజింగ్‌లో భేటీ అయ్యారు. సహజంగానే ఈ కలయిక ఫలితాలు, పర్యవసానాల గురించి చర్చ జరుగుతోంది. అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ రెండవసారి చైనా సందర్శించాడు. పర్యటనకు ముందు, తరువాత కూడా ఈ ఉదంతం గురించి పెద్ద ఎత్తున విశ్లేషణలు వెలువడ్డాయి. డ్రాగన్ దేశ సందర్శన విఫలమైందని, వాణిజ్య పోరు ఎదురుతన్నిందని, అమెరికన్ కార్పొరేట్లు నిరాశాపూర్వక ప్రయత్నాలు చేసినట్లు, ఇంకా అనేక అంశాల గురించి పుంఖాను పుంఖాలుగా వ్యాఖ్యలు, వివరణలు వెలువడ్డాయి. విజయవంతమైందనే మాట ఎక్కడా వినిపించలేదు. చైనాను ఒత్తిడి చేయటంలో విఫలం కావటాన్ని వాణిజ్య యుద్ధంలో ట్రంప్ ఓటమిగా కొందరు వర్ణించారు. ఆ పెద్ద మనిషి అంతగా కోరి మరీ ఎందుకు చైనా వెళ్లాడంటే...అమెరికా ఆర్థికంగా తీవ్ర సమస్యలను ఎదుర్కొంటోందనే సమాధానం వచ్చింది. చైనా పర్యటన సమయంలో ట్రంప్ రేటింగ్ 34 శాతానికి దిగజారింది. రుణ భారం జిడిపికి వంద శాతం దాటింది. పులి మీద పుట్రలా ఇరాన్‌పై దాడి చేసి మరింత లోతుగా కూరుకుపోయింది. గౌరవప్రదంగా ఇరాన్‌తో రాజీ కుదర్చాలనే ఎజెండా తెర వెనుక ఉందని చెబుతున్నారు. వ్రతం చెడ్డా ఫలం దక్కలేదు. చైనా పైచేయిగా ఉందని వాషింగ్టన్ మేథో సంస్థ విదేశీ వ్యవహారాల మండలి (సి.ఎఫ్.ఆర్) వ్యాఖ్యానించిందంటే పరిస్థితి ఏమిటో వేరే చెప్పనవసరం లేదు. అమెరికాలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వాటి వెనుక టెస్లా కంపెనీ యజమాని ప్రపంచ ధనికుడు ఎలన్ మస్క్, అందరికీ సుపరిచితమైన యాపిల్, బ్లాక్ రాక్, ఎన్‌విడియా, బోయింగ్, జి.ఇ, మైక్రాన్ ఇలా అనేక కంపెనీల అధిపతులు ఉంటారు. ఎవరు మంత్రులు కావాలో, ఏ విధానాలను అనుసరించాలో కూడా నిర్దేశించేది వారే. ఈ బృందం ఆశాభంగం చెందటానికి కారణాలు ఏమిటి? గతంలో చైనాకు అవసరమైన చిప్స్‌ను సరఫరా చేయటంలో ఎన్‌విడియా కంపెనీ వాటా 95 శాతం ఉండగా ఇప్పుడు సున్నా శాతానికి పడిపోయింది. చైనాకు అవసరమైన ఆధునిక చిప్స్‌ను సరఫరా చేయకూడదన్న ఆదేశాలకు సదరు కంపెనీ తలొగ్గింది. సవాలుగా తీసుకున్న చైనా తన స్వంత కంపెనీలను ప్రోత్సహించి చిప్స్‌ను అభివృద్ధి చేసుకుంటున్నది.

విధి లేక నిషేధం ఎత్తివేసిన తరువాత చూద్దాం, అవసరమైనపుడు మేమే సంప్రదిస్తాం అన్నట్లుగా చైనా అటువైపే చూడలేదు. అందుకే ఆ కంపెనీ యజమాని ట్రంప్‌తో పాటు బీజింగ్ వెళ్లాడు. నూట నలభై కోట్ల జనాభాలో 2027 నాటికి 120 కోట్ల మంది మధ్య తరగతిలో ఉంటారని అంచనా. ప్రపంచంలో వీరి వాటా 25 శాతం. ఇంత మంది వినియోగదారుల మార్కెట్‌ను అమెరికా కార్పొరేట్లు వదులు కుంటాయా? వాటికి కావాల్సింది లాభాలు, వాటి కోసం రాజకీయాలు చేస్తాయి, అవి తమకు ఆటంకంగా మారినపుడు ప్లేటు ఫిరాయిస్తాయి. సంస్కరణలంటే మన మాదిరి విదేశాలకు ఏకపక్షంగా తలుపులు బార్లా తెరవటం కాదు. మనం ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ నిర్దేశిత విధానాల చట్రంలో చేస్తే దానికి భిన్నంగా టెక్నాలజీ అందిస్తే మార్కెట్‌లో అవకాశమిస్తాం అనే షరతు మీద చైనా కమ్యూనిస్టులు వ్యవహరించారు. ట్రంప్ తొలిసారి అధికారానికి వచ్చినపుడు 2018లో వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించాడు. పెద్ద మొత్తంలో అమెరికా పెట్టుబడులు తగ్గించాడు, వాణిజ్యమూ తగ్గింది. అయినా గడచిన ఎనిమిది సంవత్సరాల్లో చైనాకు స్వల్ప సమస్యలు తప్ప అదేమీ కుప్పకూలి పోలేదు. వాణిజ్యం తరువాత చిప్ వార్‌ను ప్రారంభించాడు. దాన్ని కూడా సవాలుగా తీసుకొని మీ చిప్స్ మాకు అవసరం లేదనట్లుగా ఇప్పుడు చైనా ఉంది. దాంతో చైనా పట్ల వైఖరిని మార్చుకోవాలని కొన్ని పెద్ద కార్పొరేట్ కంపెనీలు ఒత్తిడి తెచ్చిన కారణంగానే పిలవక పోయినా పెద్ద సంఖ్యలో వాటి యజమానులను వెంటేసుకొని ట్రంప్ బీజింగ్ వెళ్లాడు. చైనా కనీసం ఐదు వందల విమానాలను కొనుగోలు చేస్తుందని కొందరు జోశ్యం చెప్పారు. చివరికి దీని గురించి అడిగితే చైనా ప్రతినిధి సమాధానాన్ని దాటవేయటంతో బోయింగ్ కంపెనీ వాటాల ధరలు నాలుగు శాతం పడిపోయాయి. ఎన్‌విడియా చిప్స్ కంపెనీకి సైతం ఇదే ఆశాభంగం ఎదురైందని వార్తలు. బీజింగ్ తన ప్రయోజనాలను ఫణంగా పెట్టుకొని తమకు రాయితీలు ఇస్తుందని ట్రంప్ ఎలా ఆశించాడు, ఆలోచించాడన్నది ఒక చిక్కు ప్రశ్నగా మారింది. కొన్ని దేశాల్లో దళారీ బూర్జువా శక్తులు వ్యక్తిగతంగా తాము లబ్ధి పొంది దేశ ప్రయోజనాలను ఫణంగా పెట్టి అమెరికా, ఇతర ధనిక దేశాలకు సహకరించినట్లుగానే చైనా కమ్యూనిస్టులు చేస్తారని ఆశించినవారు భంగపడ్డారని వేరే చెప్పనవసరం లేదు. ఇరాన్ నుంచి తనకు చమురు అందకుండా చేసేందుకు అమెరికా కుట్రలు తెలిసిందే. అదే ఇరాన్ మీద దాడులు చేస్తూ సంక్షోభ పరిష్కారానికి ఇరాన్ను దారికి తేవాలని కోరటం కూడా ట్రంప్ దురాశే. ఇప్పుడు చైనా అమ్ముల పొదిలో అనేక అస్త్రాలు ఉన్నాయి. ఏడాది క్రితం చైనా వస్తువులపై 145 శాతం పన్నులు విధిస్తా అంటే తాము కూడా అదే మర్యాద చేస్తామని ట్రంప్‌కు చెప్పారు. తన దగ్గర తిరుగులేని అస్త్రాలు ఉన్నాయని, చైనాను నాశనం చేస్తానని చెప్పటం తప్ప వాషింగ్టన్ ఇంతవరకు బయటకు తీసిందేమీ లేదు. చైనా ప్రతి సుంకాలు విధిస్తే మనకు నష్టమా అని ప్రశ్నిస్తే వారు పెద్ద తప్పు చేశారు, మనం దిగుమతి చేసుకొనే వస్తువుల్లో ఐదో వంతు మాత్రమే ఎగుమతి చేస్తున్నాం గనుక నష్టపోయేది వారే అని అమెరికా విత్త మంత్రి స్కాట్ బెసెంట్ గొప్పలు చెప్పాడు. అటువంటపుడు ట్రంప్ చైనా ఎందుకు వెళ్లినట్లు? ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఉత్పత్తుల ఎగుమతులపై నిషేధం విధిస్తే వాటి తయారీకి అవసరమైన విలువైన ఖనిజాల ఉత్పత్తులను నిలిపివేసి డ్రాగన్ వాషింగ్టన్‌లో రాజకీయ భూకంపాన్ని సృష్టించింది. అమెరికా ఇప్పటికిప్పుడు ప్రత్యామ్నాయాలను చూసుకొనే స్థితి లేదని గగ్గోలు పెడుతున్నారు. ఒంటరిగా చేయలేమని భావించి పాక్స్ సిలికా పేరుతో కొన్ని దేశాలతో కూటమి గట్టింది, వాటి ప్రయత్నాలు ఫలించాలంటే కొన్ని సంవత్సరాలు పడుతుంది, అంతవరకు ఆగలేమంటూ కార్పొరేట్లు ట్రంప్ మీద ఒత్తిడి తెస్తున్నాయి. చైనాను దెబ్బ తీయటంతో పాటు దానికి ప్రత్యామ్నాయంగా ఇతర దేశాలను తయారు చేసే ఎత్తుగడతో గత పది సంవత్సరాలుగా అక్కడి నుంచి కంపెనీలను తరలించాలని శ్వేత సౌధం ఒత్తిడి చేస్తున్నది. ఆ మేరకు యాపిల్ కంపెనీ మన దేశానికి వచ్చినప్పటికీ దానికి ఎదురైన సమస్యలను చూసి మిగిలిన సంస్థలు సాహసించటం లేదు. ఎలన్ మస్క్ టెస్లా కంపెనీ తయారు చేస్తున్న విద్యుత్ కార్లలో సగం చైనాలోనే ఉన్నాయి, అయినప్పటికీ అమెరికా పరిశ్రమను బీజింగ్ నాశనం చేయనుందని, గగ్గోలు పెడితే జో బైడెన్ సర్కార్ 2024లో చైనా కార్లపై వంద శాతం దిగుమతి సుంకం విధించింది. అయినా చైనా తగ్గలేదు. వాణిజ్య అంశాల్లో పరిస్థితి ఇలా ఉంటే రెండు దేశాల మధ్య సంబంధాల పునరుద్ధరణ జరిగిన నాటి నుంచీ తైవాన్ అంశం నలుగుతూనే ఉంది. అమెరికన్లు ఎందుకు తైవాన్ గురించి ఆందోళన చెందుతున్నారంటే అక్కడి చైనా జాతీయుల గురించి కాదు, ఆధునిక చిప్స్ తయారీ ఫ్యాక్టరీల పైనే కన్ను. ఒక వేళ చైనా గనుక బలవంతంగా విలీనం చేసుకోవాలని ప్రయత్నిస్తే అక్కడి చిప్స్ తయారీ కేంద్రాలను నాశనం చేస్తామని గతంలో అమెరికా బెదిరించింది. తైవాన్ అంశం గురించి చైనా ముందుకు తెస్తే ట్రంప్ ఇరాన్ గురించి ప్రస్తావించినట్లు వార్తలు వచ్చాయి. అమెరికా అధ్యక్ష భవనం విడుదల చేసిన ప్రకటనలో కేవలం 163 పదాలే ఉన్నాయి. హోర్ముజ్ జలసంధి గురించిన ప్రస్తావన మూడు సార్లు ఉంది. చైనా విడుదల చేసిన ప్రకటనలో అసలు ఇరాన్ ప్రస్తావనే లేదు, కేవలం మధ్య ప్రాచ్య పరిస్థితి అనే మాట మాత్రమే ఉంది. రెండు రోజుల ట్రంప్ పర్యటన తరువాత జరిగిన పరిణామాలను చూస్తే పశ్చిమాసియా సంక్షోభంలో ఎలాంటి సానుకూల పరిణామాలు లేవు. గతంలో మాదిరే ట్రంప్ బెదిరింపులకు దిగాడు. పెద్ద ఎత్తున దాడి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కథనాలను వండి వారుస్తున్నారు!

## గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థిని మృతి..





హైదరాబాద్,: గాంధీ ఆసుపత్రిలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. గాంధీ ఆసుపత్రిలో మెడికల్ విద్యార్థిని మృతి చెందింది. గాంధీ మెడికల్ కాలేజీలో బీఎస్సీ సెకండ్ ఇయర్ చదువుతున్న పల్లవి గౌడ్ ఈ నెల 16వ తేదీన ఛాతికి సంబంధించిన సమస్యతో అదే ఆసుప త్రిలో చేరింది. అయితే పల్లవికి వైద్యం చేసిన డాక్టర్లు ఈ నెల ఈనెల 17న సర్జరీ చేసి కణితి తొలగించారు. ఈ ఆపరేషన్ విఫలం కావడంతో ఈ నెల 20వ తేదీన ఆమెకు రెండో సారు కూడా సర్జరీ నిర్వహించారు. రెండోసారి ఆపరేషన్లు నిర్వహించిన వైద్యులు తీరా పల్లవి మరణించినట్లు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. అయితే పల్లవి మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణం అని, అనుభవం లేని వైద్యులు అందించిన చికిత్స వల్లే వైద్యం వికటించి తమ కూతురు మృతి చెందిందని పల్లవి మృతి చెందిందని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పల్లవి తల్లిదండ్రులు చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేసే వరకు మృతదేహాన్ని తీసుకువెళ్లేద లేదని పల్లవి తల్లిదండ్రులు, ఆమె బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మొక్కజొన్న వ్యర్థాలకు నిప్పు.. రెండెకరాల జామాయిల్ తోట దగ్ధం



బయ్యారం: మండల కేంద్రంలోని కాకతీయ నగర్ కాలనీలో పక్కన ఉన్న వ్యవసాయ మొక్కజొన్న వ్యర్థాలకు శనివారం రైతు నిప్పు పెట్టాడు. దీంతో పక్కనే ఉన్న చల్లగుండ్ల వెంకట నారాయణ జామాయిల్ తోటకు నిప్పు అంటుకుని 2 ఎకరాలు జామాయిల్ తోట దగ్ధమైనట్లు కాలనీ వాసులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు ఎంత చెబుతున్నా.. రైతులు పెడచెవిన పెడుతూ అగ్ని ప్రమాదాలకు కారణం అవుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. సిఐ రవీందర్ తమ సిబ్బంది మంటలను ఆర్పేందుకు శ్రమించారు.

## ప్రధాన రహదారిపై లారీల కోసం రైతుల రాస్తారోకో.. స్తంభించిన ట్రాఫిక్



జగదేవ్‌పూర్: ధాన్యం తరలింపులో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో ఆగ్రహించిన రైతులు శనివారం జగదేవపూర్ మండలం మునిగడపలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే గంటకు పైగా నిలిచిపోయాయి. రైతుల రాస్తారోకతో కిలోమీటర్ మేర వాహనాలు స్తంభించాయి. ఎండ వేడిమి, ఉక్క పోత తట్టుకోలేక ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసి ఇరవై రోజులు గడుస్తున్నా లారీలు రాకపోవడంతో రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. జగదేవపూర్ మండలంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు పెద్ద ఎత్తున ధాన్యాన్ని తీసుకువచ్చారు. అయితే ఒక్కో కేంద్రం నుంచి గత ఇరవై రోజులుగా నాలుగు నుంచి ఐదు లారీల్లో మాత్రమే ధాన్యం తరలిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా కొనుగోలు కేంద్రాల్లోనే సుమారు తొంభై శాతం ధాన్యం పేరుకు పోయిందన్నారు. మరో మూడు రోజుల్లో రోహిణి కార్తె రానుంది. ఈ కార్తిలో వర్షాలు పడే అవకాశం ఉండటంతో ధాన్యం తడిసి పోతుందనే భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే తూకం వేసిన ధాన్యం కూడా రోజుల తరబడి కేంద్రాల్లోనే ఉండిపోవడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. లారీలు అందుబాటులో లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆరోపించారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, "ధాన్యం కొనుగోలు చేయని ప్రభుత్వం గద్దె దిగాలి" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే లారీల సంఖ్య పెంచి ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోక విషయం తెలుసుకున్న స్థానిక అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులకు నచ్చ చెప్పిన వినకుండా రాస్తారోక కొనసాగించారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, ఐకెపి ఎపిఎంలు వచ్చి హామీ ఇచ్చే వరకు రాస్తారోక విరమించేది లేదని తేల్చి చెప్పారు. తహసీల్దార్ నిర్మల, జగదేవపూర్ ఇంచార్జ్ ఎస్ఐ దామోదర్, ఆర్ఐ సత్యనారాయణ, జీపీవో శంకర్ త్వరితగతిన లారీలు ఏర్పాటు చేసి ధాన్యం తరలింపుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# చిన్న నేతలపై ఎలివేషన్ ఇస్తున్న జగన్

కర్నూలు,: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం తహతహలాడుతోంది. 2029 ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. అందుకోసం ఏ చిన్న అవకాశాన్ని కూడా జారవిడుచుకోవడం లేదు. ముఖ్యంగా పార్టీలో చేరికలను ప్రోత్సహించి.. బలోపేతం చేయాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక. అందులో భాగంగా రేపల్లె నియోజకవర్గంలో మోపిదేవి శ్రీనివాసరావు అనే నేతను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. పేరులో మోపిదేవి ఉండడంతో.. ఒకప్పటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణకు సమీప బంధువు అని అంతా భావించారు. అయితే ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గత ఎన్నికల్లో పోటీ చేశారని.. ఆయనకు అక్షరాల 2800 ఓట్లు వచ్చాయని.. నోటాకు కంటే కాస్త ఎక్కువ ఓట్లు అని ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రచారం నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేరికల విషయంలో ఇప్పుడు భిన్న ప్రచారం నడుస్తోంది. ఆ పార్టీలో చేరేందుకు హేమా హేమీలు ముందుకు వచ్చేవారు. అటువంటిది ఓ రెండు వేల ఓట్లు వచ్చిన నాయకుడిని చేర్చుకోవడంలో జగన్మోహన్ రెడ్డి చూపించిన శ్రద్ధ ఇప్పుడు హైలెట్ అవుతోంది. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ నుంచి సాకే శైలజానాథ్ చేరిన తర్వాత.. పెద్ద పెద్ద తలకాయలు వస్తాయని అంతా భావించారు. కానీ ఇప్పుడు చిన్న నాయకులను సైతం చేర్చుకునేందుకు జగన్మోహన్ రెడ్డి అంత ఆసక్తి చూపిస్తుండడం మాత్రం విశేషం. జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసినప్పుడు రాజశేఖర్ రెడ్డి సన్నిహితులకు కనీస స్థానం లేదు ఆ పార్టీలో. ఇప్పుడు వారిని రమ్మంటూ పార్టీ నుంచి ఆహ్వానాలు అందుతున్నాయి. కానీ చిన్న నాయకులను సైతం పార్టీలో చేర్చుకునే క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అతి ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. కాంగ్రెస్ పార్టీని విభేదించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు జగన్ మోహన్ రెడ్డి. ఎంతోమంది నేతలకు అవకాశాలు కల్పించారు. 151 మందికి ఎమ్మెల్యేలుగా ఛాన్స్ ఇచ్చారు. ఓ 40 మంది వరకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఓ 40 మంది వరకు ఎంపీలుగా అవకాశం ఇచ్చారు. ఓ 50 మంది వరకు మంత్రులుగా ఛాన్స్ కల్పించారు. వందలాది మందికి రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. అటువంటి జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఓ చిన్న నేతను పార్టీలో చేర్చుకునే క్రమంలో ఇస్తున్న ప్రాధాన్యం అంతా ఇంత కాదు. ఒకప్పుడు ఎమ్మెల్యేలతో పాటు మంత్రులు కలిసేందుకు కూడా అపాయింట్మెంట్ లభించేది కాదు. అటువంటిది ఇప్పుడు ఒక చిన్న నాయకుడు కూడా పెద్ద నేతగా పరిగణిస్తుండడం మాత్రం గొప్ప విషయం..కర్నూలులో సైతం: కర్నూలు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి యాక్టివ్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఇటీవల కర్నూలు నగరంలో పర్యటించారు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి. మంత్రిగా ఉన్న టీజీ భరత్ పైనే ఆరోపణలు చేశారు. అనేక రకాల విమర్శలు చేశారు. అదే స్థాయిలో టిడిపి నుంచి ఆయనపై కౌంటర్ అటాక్ ప్రారంభం అయింది. ఏదైనా వివాదం సృష్టించాలి అనుకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి రంగంలోకి దిగుతారు అనేది టిడిపి నేతలు వాదన. జగన్మోహన్ రెడ్డి వాడుకుంటున్న మనిషిగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పై ఒక విమర్శ ఉంది. దానినే గుర్తు చేస్తున్నారు టిడిపి నేతలు. ఆయన కంటే వెనుక రాజకీయాల్లోకి వచ్చిన ఆయన సోదరి, అంటే పెదనాన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శబరి ప్రస్తుతం ఎంపీగా ఉన్నారు. కానీ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాత్రం చట్టసభలకు ఇంతవరకు ఎన్నిక కాలేకపోయారు. కర్నూలు జిల్లాలో బైరెడ్డి కుటుంబానికి ప్రత్యేక రాజకీయ ప్రస్థానం ఉంది. ఆ ఫ్యామిలీ ఆది నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వచ్చింది. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తండ్రి కూడా ఎమ్మెల్యేగా వ్యవహరించారు. మంత్రి పదవి చేపట్టారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సైతం టిడిపి ద్వారా ఎన్నో పదవులు పొందారు. చట్టసభలకు ఎన్నికయ్యారు. బైరెడ్డి



రాజశేఖర్ రెడ్డి తమ్ముడు కుమారుడే సిద్ధార్థ రెడ్డి. ఆయనపై పలుమార్లు కేసులు నమోదయ్యాయి. ఫ్యాక్షన్ తరహాలో కామెంట్స్ చేస్తుంటారు. తనకు జైలు జీవితం కొత్త కాదు అన్నట్టు మాట్లాడుతుంటారు. తెలుగుదేశం పార్టీలో కొనసాగిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ సమయంలోనే సిద్ధార్థ రెడ్డి సైతం వైసీపీలో చేరారు. అయితే రాజశేఖర్ రెడ్డి తిరిగి బిజెపిలోకి వచ్చి అక్కడి నుంచి.. టిడిపిలో చేరిపోయారు. ప్రస్తుతం ఆయన కుమార్తె ఎంపీగా ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటారు. పిట్ట కథలతో ప్రత్యర్థులపై విరుచుకుపడు తుంటారు. అయితే చట్టసభలకు ఇంతవరకు ఛాన్స్ ఇవ్వలేదు జగన్మోహన్ రెడ్డి. పక్క జిల్లాల్లో సైతం చాలామంది నేతలకు అవకాశం కల్పించింది జగన్మోహన్ రెడ్డి. అటువంటిది ఉద్దేశపూర్వకంగానే బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడం లేదన్న విమర్శ ఉంది. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సొంత నియోజకవర్గం నందికొట్కూరు ఎస్సీలకు రిజర్వ్ చేయబడింది. మరి అటువంటిప్పుడు సిద్ధార్థ రెడ్డికి ఎంపీ సీటు ఇవ్వచ్చు కదా. లేకుంటే వేరే అసెంబ్లీ నియోజకవర్గం కేటాయించవచ్చు కదా? అనే ప్రశ్న వినిపిస్తూ ఉంటుంది. 2014లో ఛాన్స్ దక్కలేదు. 2019లో అవకాశం ఇవ్వలేదు. 2024లో పరిగణలోకి తీసుకోలేదు. అయితే సిద్ధార్థ రెడ్డి మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం గట్టిగానే తపన పడుతున్నారు. ఎక్కడైనా వివాదాస్పద అంశాలను హైలెట్ చేయాలనుకుంటే జగన్మోహన్ రెడ్డి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని ప్రయోగిస్తారన్న టాక్ ఉంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం.. ఈత చెట్లకు నిప్పు

తిరుమలాయపాలెం: మండలంలోని దమ్మాయిగూడెం గ్రామంలో ఇటీవల నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనిలో నిర్లక్ష్యపు ధోరణి అలుముకుంది. కాలువల మరమ్మతుల కింద చేపడుతున్న పనుల్లో కూలీలు పెరిగిన కంపచెట్లు తొలగించకుండా, చెట్లకు నిప్పు పెట్టి కాల్చుతున్నారు. ఈ తరుణంలోనే గౌడ కులస్తులకు జీవన ఉపాధి కల్పించేందుకు కాలువ గట్లకు ఇరువైపులా నాటిన ఈత చెట్లకు ఆ మంటలు అంటుకున్నాయి. దీంతో ఈతచెట్లు కాలి బూడిద అవుతున్నాయి. జీవనోపాధి కల్పించే ఈత చెట్లు మంటలకు కాలుతుండడంతో గీత కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# మెగా ఛాన్స్ పట్టేసిన ఛాంపియన్ బ్యూటీ




ఇండస్ట్రీలో ఎప్పుడు ఎవరిని అదృష్టం వరిస్తుందో చెప్పడం చాలా కష్టం. కొంతమందికివరుస విజయాలు అందుకున్నా కొన్నిసార్లు ఛాన్స్ లు రావు. మరికొంతమందికి ఒక్క సినిమా చేసినా మెగా ఛాన్స్ వచ్చేస్తోంది. తాజాగా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ రెండో కేటగిరిలో ఉందని చెప్పొచ్చు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్ ను ప్రారంభించిన ఈ బ్యూటీ ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది. ఛాంపియన్ సినిమాతో అనస్వర తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి మిక్స్ టాక్ ను అందుకుంది. సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా అనస్వర న్యాచురల్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అమ్మడికి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని జోస్యం కూడా చెప్పారు. ఇప్పుడు ఆ జోస్యం నిజమైంది. ఈ చిన్నది తన రెండో సినిమానే మెగాస్టార్ చిరంజీవితో చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి– బాబీ కొల్లి కాంబోలో వస్తోన్న చిత్రం మెగా 158. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ ప్రారంభోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం. చిరంజీవిపై చిత్రీకరించిన ప్రారంభ సన్నివేశానికి పవన్ కళ్యాణ్ క్లాప్ కొట్టారు. ఇక ఈ చిత్రంలో అనస్వర ఒక కీలక పాత్రలో నటించబోతోంది. అందుతున్నసమాచారం ప్రకారం చిరుకు కూతురిగా ఆమె నటిస్తోందని తెలుస్తోంది. మెగాస్టార్ సినిమాలో ఒక చిన్న పాత్ర చేసినా అది ఈ తరం నటీనటులకు అచీవ్ మెంట్ అని చెప్పొచ్చు. ఎన్నోఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్లకు రాని మెగా ఛాన్స్ రెండో సినిమాకే ఈ మలయాళ బ్యూటీకి దక్కడం నిజంగా ఆమె అదృష్టమని నెటిజన్స్ అంటున్నారు. ఏది ఏమైనా అనస్వర నక్కతోక తొక్కింది అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ సినిమాతో అమ్మడు ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# చీరా చొక్కా చిక్కడిపోవాలో..



అగ్ర హీరో రామ్‌చరణ్ నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'పెద్ది' జూన్ 4న విడుదల కానున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈ సినిమా హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తున్నది. ముఖ్యంగా చికిరీ చికిరీ, రైరైరారా సాంగ్స్ సోషల్ మీడియాలో సంచలనాలుగా మారాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమాలోని మూడో పాటను మేకర్స్ విడుదల చేయనున్నారు. ఇందులో భాగంగా ఈ పాట ప్రోమోను శుక్రవారం విడుదల చేశారు. 'హెల్లో హెల్లో హెల్లో హెల్లెల్లో.. బావా.. చీరా చొక్కా చిక్కడిపోవాలో..' అంటూ సాగే ఈ పాటను దర్శకుడు బుచ్చిబాబు సానా అత్యంత ఎనర్జిటిక్‌గా, కలర్‌ఫుల్‌గా చిత్రీకరించినట్టు ప్రోమో చూస్తుంటే తెలుస్తున్నది.పవర్‌ఫుల్ డ్రమ్ బీట్స్, క్యాచీ రిథమ్‌తో జాతర వాతావరణాన్ని తలపించేలా ఈ ప్రోమో సాగింది. రామ్‌చరణ్, శ్రుతిహాసన్, జాన్వీ కపూర్‌లపై ఈ పాటను చిత్రీకరించారు.స్టైలిష్ స్టెప్పులతో, అద్భుతమైన స్క్రీన్ ప్రజెన్స్‌తో ముగ్గురూ ఆకట్టుకున్నారు. శనివారం భోపాల్‌లో జరిగే భారీ మ్యూజికల్ ఈవెంట్‌లో పూర్తి పాటను విడుదల చేస్తారు. శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషించిన ఈ చిత్రంలో జగపతిబాబు, దివేందుశర్మ, బోమన్ ఇరానీ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: రత్నవేల్, సహ నిర్మాత: ఇషాన్ సక్సేనా, సమర్పణ: మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాత: వెంకటసతీశ్ కిలారు, నిర్మాణం: వృద్ధి సినిమాస్.

# కేన్స్ వేడుకల్లో ఐశ్వర్యరాయ్..



ప్రపంచ ప్రఖ్యాత కేన్స్ చలనచిత్రోత్సవంలో బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్యరాయ్ బచ్చన్ రెడ్ కార్పెట్‌పై సందడి చేశారు. ఈ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ముగింపు దశకు చేరుకున్న సమయంలో ఆమె ఎంట్రీ ఇవ్వడంతో అభిమానుల నిరీక్షణకు తెరపడింది. ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ 'లోరియల్' ప్రతినిధిగా హాజరైన ఐశ్వర్యరాయ్, ఈసారి ప్రముఖ డిజైనర్ అమిత్ అగర్వాల్ ప్రత్యేకంగా రూపొందించిన స్కల్ప్చరల్ గౌన్‌లో మెరిసిపోయి అందరి దృష్టిని ఆకర్షించారు. ఇక ఐశ్వర్యరాయ్ కోసం అమిత్ అగర్వాల్ ఈ ఏడాది 'లుమినారా' అనే ప్రత్యేకమైన డిజైన్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. దాదాపు 1500 గంటల పాటు చేత్తో శ్రమించి ఈ దుస్తులపై డిజైన్ చేసినట్లు సమాచారం. వేల సంఖ్యలో క్రిస్టల్స్, ఎంబ్రాయిడరీ వర్క్‌తో శరీరంపై కాంతి కిరణాలు ప్రవహిస్తున్నట్లు ఉండేలా దీనిని రూపొందించారు. మరోవైపు ఫ్రెంచ్ రివేరా వేదికపై కెమెరాలకు ఫోజులిస్తూ ఐశ్వర్యరాయ్ అందరినీ ఆకట్టుకున్నారు. భుజాల నుండి రెక్కల తరహాలో విస్తరించిన డిజైన్, ముదురు నీలి రంగు ఈ గౌన్‌కు మరింత లుక్ తెచ్చిపెట్టాయి. ఈ లుక్ కోసం స్టైలిస్ట్ మోహిత్ రాయ్, డిజైనర్ అమిత్ అగర్వాల్ కలిసి పనిచేశారు. దశాబ్దాలుగా గ్లోబల్ స్టేజ్‌పై ఐశ్వర్యరాయ్ ప్రదర్శిస్తున్న అద్భుతమైన కాంతిని, ఆమె వ్యక్తిత్వాన్ని గౌరవిస్తూ 'లుమినారా'ను డిజైన్ చేసినట్లు అమిత్ అగర్వాల్ తెలిపారు. ఈ అద్భుతమైన లుక్ చూసిన తర్వాత, ఫెస్టివల్ ముగింపు వేడుకలో ఐశ్వర్య ఎలాంటి డ్రెస్‌లో కనిపిస్తారా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## సినిమా

## "టైమ్ వచ్చినప్పుడు నేనే లీక్ చేస్తా"


# మెగా 158పై చిరంజీవి ఫన్ కామెంట్ వైరల్



మెగాస్టార్ చిరంజీవ హీరోగా మాస్ దర్శకుడు కేఎస్ రవీంద్ర దర్శకత్వంలో తెరకెక్కుతున్న కొత్త చిత్రం అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం "మెగా 158" అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమా తాజాగా పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభ వేడుకకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిత్ర ప్రారంభోత్సవం అనంతరం మూవీ టీమ్ ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. "ది స్పిరిట్ ఆఫ్ మెగా 158" పేరుతో విడుదలైన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా ఇందులో చిరంజీవి చేసిన సరదా వ్యాఖ్యలు అభిమానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. వీడియోలో సినిమా టైటిల్ గురించి ఆసక్తికర సన్నివేశాన్ని చూపించారు. టైటిల్‌ను చిరంజీవి చెప్పబోతుండగా దర్శకుడు బాబీ ఆయనను ఆపేస్తూ "ఇప్పుడే చెప్పొద్దు" అని పక్కకు తీసుకెళ్లినట్లు చూపించారు. అనంతరం చిరంజీవి తనదైన స్టైల్‌లో స్పందిస్తూ, "పిచ్చోళ్లు.. వా ళ్లు చెప్పొద్దంటే ఆగిపోతామని అనుకుంటున్నారు. టైమ్ వచ్చినప్పుడు నేనే లీక్ చేస్తా. అప్పటి వరకు వెయిట్ చేయండి.. సూపర్ టైటిల్" అని చెప్పడం అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిన్న డైలాగ్‌తోనే సినిమా టైటిల్‌పై మరింత చర్చ మొదలైంది. అసలు మెగా 158కి ఎలాంటి పేరు పెడతారనే అంశంపై అభిమానులు సోషల్ మీడియాలో ఊహాగానాలు మొదలుపెట్టారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. చిత్రంలో అనస్వర రాజన్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. సంగీతాన్ని థమన్ అందిస్తున్నారు. ఇక చిరంజీవి – బాబీ కాంబినేషన్‌పై ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. బాబీ గత చిత్రాల్లో చూపించిన మాస్ ఎలిమెంట్స్, చిరంజీవి స్క్రీన్ ప్రెజెన్స్ కలిసి ఈ సినిమాను మరో భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా నిలబెట్టే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైన ఈ చిత్రం నుంచి మరిన్ని అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## పెళ్లి అయ్యిందని చెప్పడంతో చేజారిన సినిమా ఛాన్స్..

# షాకింగ్ విషయాలు బయటపెట్టిన స్రవంతి



గ్లామర్ ఇండస్ట్రీలో పెళ్లి, రిలేషన్‌షిప్‌లు నటీమణుల కెరీర్‌పై ప్రభావం చూపుతాయనే చర్చ చాలా కాలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా హీరోయిన్లు, యాంకర్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులుగా రాణించాలనుకునే మహిళలకు వ్యక్తిగత జీవితం కూడా కొన్ని సందర్భాల్లో కెరీర్‌పై ప్రభావం చూపుతుందనే అభిప్రాయాలు వినిపిస్తుంటాయి. తాజాగా ఈ అంశంపై ప్రముఖ తెలుగు యాంకర్, బిగ్ బాస్ ఫేమ్ స్రవంతి చొక్కారపు చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న స్రవంతి తన కెరీర్ ప్రారంభ రోజుల్లో ఎదురైన ఒక సంఘటనను పంచుకుంది. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఓ పెద్ద ప్రాజెక్ట్‌కోసం ఆడిషన్స్ ఇచ్చానని, నటన, లుక్స్ పరంగా తాను ఎంపికయ్యాననే సంకేతాలు కూడా వచ్చాయని తెలిపింది. మేకర్స్ తనను ఆ పాత్రకు సరైన ఎంపికగా భావించారని చెప్పింది. అయితే ఫైనల్ చర్చల సమయంలో తన వ్యక్తిగత జీవితం గురించి ప్రశ్నలు వచ్చాయని, తనకు పెళ్లైందా అని అడిగారని వెల్లడించింది. దానికి తాను ఎలాంటి సంకోచం లేకుండా "అవును, నాకు పెళ్లైంది" అని నిజాయితీగా సమాధానం చెప్పానని తెలిపింది. కానీ ఆ విషయం చెప్పిన వెంటనే పరిస్థితి పూర్తిగా మారిపోయిందని స్రవంతి పేర్కొంది. షూటింగ్ కోసంచెన్నై రావాలని,అక్కడ అడ్వాన్స్‌తీసుకోవాలని ముందు గా చెప్పినట్లు గుర్తు చేసుకుంది. అయితే పెళ్లి విషయం తెలిసిన తర్వాత కొద్దిసేపట్లో కాల్ చేస్తామని చెప్పిన వారు తిరిగి స్పందించ లేదని తెలిపింది. ఆ తర్వాత ఆ సినిమా అవకాశం తనకు రాలేదని, తర్వాత ఆ ప్రాజెక్ట్ కూడా ఆగిపోయిందని తెలిసిందని చెప్పుకొచ్చింది. స్రవంతి చొక్కారపు చిన్న యూట్యూబ్ ఛానెళ్లలో యాంకర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించింది. అనంతరం ప్రముఖ హీరోల ఇంట ర్వ్యూలతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ముఖ్యంగా ఒక స్టార్ హీరో సినిమా ప్రమోషన్ ఇంటర్వ్యూతో ఆమెకు భారీ పాపులారిటీ వచ్చింది. తర్వాత తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ నాన్–స్టాప్‌లో పాల్గొని ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ప్రస్తుతం సినిమా ఆడియో లాంచ్‌లు, సెలబ్రిటీ ఇంటర్వ్యూలు, ప్రత్యేక కార్యక్రమాలకు హోస్ట్‌గా వ్యవహరిస్తూ బిజీగా ఉంది. ఇటీవల నటిగానూ తన ప్రయాణాన్ని ప్రారంభించిన స్రవంతి, సోషల్ మీడియాలో కూడా తన గ్లామరస్ ఫోటోషూట్లతో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంటోంది.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460